కరీంనగర్ వార్త
శుక్రవారం 13, జనవరి 2023 | 16 పేజీలు

## వైభవంగా గోదా రంగనాథుల కళ్యాణం



2లో...

# సబ్సిడీ గొర్రెల పంపిణీలో.. జాప్యం



రెండవ విడతలో యూనిట్ ధర పెంచిన ప్రభుత్వం
బ్యాంకుల్లో తమ వాటాగా డిపాజిట్ చేసిన లబ్దిదారులు

2లో...

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

**గొల్ల, కురుమ వర్గాల వారి అభ్యున్నతికై వృత్తిపరంగా ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు గాను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టింది. మొదటి విడత విజయవంతంగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసింది. రెండవ విడత మాత్రం సమర్ధవంతంగా అమలు చేయకపోవడంతో గొర్రెల పంపిణీకి గొర్రెల కాపరులు కొంత కాలంగా ఎదురుచూస్తున్నారు. గొర్రెల కాపరుల సొసైటీలు చెల్లించాల్సిన వాటా ధనం బ్యాంకుల్లో డిపాజిట్ చేసి పంపిణీకి ఎదురుచూస్తున్నారు.**

రాష్ట్రంలో రెండవ విడతగా వేళ్ల మీద లెక్కపెట్టే సంఖ్యలో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే గొర్రెలను పంపిణీ చేసినట్లు సమాచారం. మొదటి విడత గొర్రెల యూనిట్ విలువ తక్కువగా ఉండగా రెండవ విడతలో గొర్రెల యూనిట్‌ల ధరను పెంచారు. దీంతో గొర్రెల కాపరుల సొసైటీ సభ్యులపై మరింత భారం పడింది. అయినప్పటికీ రెండవ విడత కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం 2017, జూన్ 20న సిద్దిపేట జిల్లా కొండపాకలో సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. మొదటి విడతలో యూనిట్ విలువ రూ. 1.25 లక్షలుగా నిర్ణయించారు. 75 శాతం ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చింది. 25 శాతం లబ్దిదారుడు చెల్లించారు. ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య అమలు చేస్తుంది. 18 సంవత్సరాలు నిండిన వారు ఈ పథకం కింద గొర్రెలు పొందేందుకు అర్హులు. ఒక్కొక్క యూనిట్‌లో 20 గొర్రెలతో పాటు ఒక పొట్టేలును గొర్రెల కాపరుల సొసైటీ సభ్యులకు మొదటి విడతగా అందజేశారు.



కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు ప్రణాళికబద్ధంగా

# ఏర్పాట్లు చేయాలి

- రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు



2వ పేజీలో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీస్ రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

## యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్






**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:**
స్వామి వివేకానందను యువతను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అన్నారు. గురువారం నెహ్రూ యువ కేంద్రం, జిల్లా యువజన క్రీడా శాఖ అధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రంలో స్వామి వివేకానంద 160 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

2లో...

## ధర్మపురి క్షేత్రాన్ని సుందరీకరణంగా తీర్చిదిద్దుతాం

- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల



2లో...

**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి క్షేత్రాన్ని అత్యంత సుందరీకరణంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి క్షేత్రాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం ఎంపీ వెంకటేష్ నేతకాని, జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతలతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.

## ఉపాధిహామి నిధుల పంపిణీలో 14 గ్రామాలకు మొండి చెయ్యి

- అధికారపార్టీ మండల నాయకుని పెత్తనంపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం
- అధిష్టానం ఎదుట సర్పంచ్‌ల ఆవేదన



**మంథని - ప్రభాతవార్త:**
ఉపాధిహామి పథకం ద్వార గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనుల కోసం మంజూరైన నిధుల పంపిణీ విషయంలో పలు గ్రామాలకు మొండి చెయ్యి చూపిస్తున్నారు. మండంలో ప్రజాప్రతినిధుల ప్రమేయం లేకుండా అధికారపార్టీ మండల నాయకుని ఆధ్వర్యంలో నిధులను గ్రామాలకు పంపిణీ చేయటంతో మండలంలోని 34 గ్రామపంచాయితీల్లో 14 గ్రామపంచాయితీలకు నిధులను కేటాయించక పోవటంతో మండలంలోని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

2వ పేజీలో...

# కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు చేయాలి

మొదటి పేజీ తరువాయి...

గురువారం మంత్రి తన్నీరు హరీష్ రావు, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వి, కమీషనర్ శ్వేతలతో కలిసి కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఈ సమీక్షలో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 16,536 కంటి వెలుగు క్యాంపుల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. డాటా ఎంట్రీ కోసం 2215 నూతన ట్యాబెట్‌లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వాట్సప్ గ్రూపుల ద్వారా సకాలంలో క్యాంపులు ప్రారంభించేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి రోజూ కంటి వెలుగు క్యాంపులపై క్షేత్ర స్థాయిలో తనిఖీలు ఉండాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 34 బృందాల ద్వారా కంటి వెలుగు నిర్వహిస్తున్నామని, అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉందని, ఇప్పటి వరకు 29వేల 255 రీడింగ్ గ్లాసెస్ చేరాయని, మరో 4వేలు ప్లస్



1.5 రీడింగ్ గ్లాసెస్ రావాల్సి ఉందని, 68 ట్యాబ్‌లను సాఫ్ట్ వేర్‌తో సిద్ధం చేశామని, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌కుమార్ దీపక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, సంబంధించిన అధికారులున్నారు.

# ఉపాధిహామి నిధుల పంపిణీలో 14 గ్రామాలకు మొండి చెయ్యి

మొదటి పేజీ తరువాయి...

మంథని మండలానికి దాదాపు రూ. 3కోట్ల రూపాయలు పంచాయితీరాజ్, ఆర్‌డి,ఆర్‌డబ్ల్యూ ఎస్ శాఖల ద్వార ఉపాధిహామి పథకం కింద నిధులు మంజూరైయ్యాయి. వీటిని మండల పరిషత్తు అధ్యక్షుడు, జడ్పీటీసీతో పాటు మండల ప్రజాప్రతినిధుల సమక్షంతో సమావేశం ద్వార నిధులను అవసరమున్న గ్రామాలకు వివిధ అభివృద్ధి పనులకింద మంజూరు చేయాల్సి ఉంటుంది. కాని ఎంపిపి, జడ్పీటీసీ, ఎంపిటిసిలకు, సర్పంచ్‌లకు ఏలాంటి సమాచారం లేకుండా కేవలం అధికారపార్టీ మండల నాయకుడు కొంతమంది గ్రామాల సర్పంచ్‌లతోమాట్లాడి వారి గ్రామాలకే నిధులను కేటాయించే విధంగా లిస్టును తయారు చేసి ఆమోదింప చేసినట్లు తెలిసింది. దీనితో మండలంలో 34 గ్రామపంచాయితీలకు 14 గ్రామపంచాయితీలకు ఒక్క రూపాయికూడ మంజూరు కాలేదు. దీనితో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రజాప్రతినిధులు ఆగ్రహంతో పాటు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా నిదుల మంజూరు విషయంలో



తమకు ఎందుకు అన్యాయం జరిగిందని ఎంపిపి, జడ్పీటీసీలను వారు ప్రశ్నించగా వారు కూడ తమకు ఈ విషయంలో ఏలాంటి సంబంధం లేదని చెప్పటంతో గ్రామాల సర్పంచ్‌లు మనో వ్యధకు గురవుతుతన్నారు. ఉపాధిహామి పనులతో తమ గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయించుకోవటానికి వచ్చిన అవకాశాన్ని కేవలం ఒక వ్యక్తి ద్వార తమ గ్రామప్రజలు కోల్పోయారని మండలంలోని 14 గ్రామాల ప్రజాప్రతినిదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళిత సర్పంచ్‌లైన గ్రామపంచాయితీలకు సైతం ఒక్క రూపాయికూడ కేటాయించటకపోవటం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపైన 14గ్రామాల సర్పంచ్‌లు అధిష్టాన వర్గం దృష్టికి తీసుకెళ్లారు. తమకు ఉపాధిహామి పథకం నిధుల మంజూరులో అన్యాయం జరిగిందని తమకు న్యాయం చేసి నిదులు మంజూరు చేసేవిధంగా చూడాలని నిధుల మంజూరులో సంబంధంలేని వ్యక్తి పెత్తనం చేయటంపైన వారు అదిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. మండలానికి మంజూరు అయిన ఉపాధిహామి నిదుల్లో ఆరెంద గ్రామానికి రూ. 10లక్షలు సిసిరోడ్డు, బెస్తెపల్లెకు రూ. 10లక్షలు, బిట్టుపల్లికి రూ.17లక్షలు, చిల్లపల్లికి రూ. 25లక్షలు, చిన్నఓదాలకు రూ.20లక్షలు, ధర్మారం కు రూ. 5లక్షలు, దుబ్బపల్లికి రూ. 30లక్షలు, ఎక్లాస్‌పూర్‌కు రూ. 10లక్షలు, గాజులపల్లికి రూ. 10లక్షలు, గోపాల్‌పూర్ కు రూ.10లక్షలు, గుంజపడుగు కు రూ. 5లక్షలు, కాకర్లపల్లికి రూ. 5లక్షలు, కన్నాలకు రూ. 40లక్షలు, ఖానాపూర్‌కు రూ. 12.50లక్షలు, నాగారం గ్రామానికి రూ. 40లక్షలు, నగరంపల్లికి రూ. 5లక్షలు, పోతారంకు రూ. 20లక్షలు, పుట్టపాకకు రూ. 20లక్షలు, సిరిపురం రూ. 10లక్షలు, సూరయ్యపల్లికి రూ.10లక్షలు, విలోచవరం గ్రామపంచాయితీకి రూ. 40లక్షలు కేటాయించారు. మిగిలిన 14 గ్రామపంచాయితీలకు నిధులు కేటాయించలేదు. దీనితో ఆయా గ్రామపంచాయతీల్లో అంసతృప్తి వెలువడే అవకాశం ఉంది. దీనిపైన అధిష్టానం ఏవిధంగా వ్యవహారించి నిదులు రాని గ్రామాల ప్రజాప్రతినిదులను న్యాయం జరిగే విధంగా చూస్తుందో వేచిచూడాలి.

# సబ్సిడీ గొర్రెల పంపిణీలో జాప్యం

(మొదటి పేజీ తరువాయి..)

2018, మార్చి నాటికి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ. 1.30 కోట్లు గొర్రెలు పంపిణీ చేసినట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. రెండవ విడత పంపిణీలో జాప్యం జరుగుతుండడంతో గొల్ల కురుమలు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా రెండవ విడతలో యూనిట్ విలువ రూ. 1.25 లక్షల నుండి రూ. 1.75 లక్షలకు పెంచారు. 75 శాతం సబ్సిడీ కింద యూనిట్‌కు ప్రభుత్వం రూ. 1,31.250లు చెల్లిస్తుంది. రూ. 43,750 లబ్దిదారుడి వాటాగా ప్రభుత్వం నిర్ణయించింది. ప్రమాదవశాత్తు గొర్రె మరణిస్తే ఒక్కొక్క గొర్రెకు రూ. 5 వేలు, ఒక్కొక్క పొట్టేలుకు రూ. 7 వేలు భీమా కింద చెల్లించేలా ప్రభుత్వం నిర్ణయించింది. రెండవ విడతలో గొర్రెల పంపిణీకి ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ పంపిణీలో జాప్యం జరుగుతుండడంతో గొల్ల, కురుమలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశుగ్రాసంలో భాగంగా 75 శాతం సబ్సిడీపై గడ్డి విత్తనాలను కూడా సరఫరా చేస్తున్నారు. గొల్ల కురుమలు వృత్తులలో సాధికారత కల్పించడం ద్వారా గ్రామాల్లో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ ఆచరణలో సమర్ధవంతంగా కార్యరూపం దాల్చడం లేదు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఒకడుగు ముందుకేసి పథకం అమలుకు నగదు బదిలీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ క్రమంలో గొల్ల, కురుమలు రెండవ విడతలో తమ వాటాగా పైకాన్ని బ్యాంకుల్లో డిపాజిట్ చేసినందున వెంటనే సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేయాలని కోరుతున్నారు.

# యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానిని నమ్మి స్వీయ విశ్వాసంతో కష్టపడితే అనుకున్న లక్ష్యం సాధించగలరని అన్నారు. లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి అన్న వివేకానందుడి వాక్కుల స్ఫూర్తితో యువత కార్యోన్ముఖులు కావాలన్నారు. ఈ సందర్భంగా మండల యూత్ అవార్డిలకు సర్టిఫికేట్లు, యువజన సంఘాలకు వాలిబాల్, క్యారం బోర్డు, క్రికెట్ కిట్లను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు గరిమా ఆగర్వాల్, శ్యాం ప్రసాద్ లాల్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి రాజవీరు, నెహ్రూ యువ కేంద్రం జిల్లా కో-అర్డినేటర్ వెంకట రాంబాబు, యూత్ అవార్డిలు శ్రీనివాస్, కిరణ్‌కుమార్, కళింగ శేఖర్, ప్రసాద్, కోచ్‌లు కిష్టయ్య, గణేష్, పవన్, సాయి కృష్ణ, క్రీడా శాఖ సిబ్బంది చంద్రశేఖర్, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# వైభవంగా గోదా రంగనాథుల కళ్యాణం

మొదటి పేజీ తరువాయి...



**మెట్‌పల్లి / మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** పట్టణంలోని కోదండ రామాలయంలో గోదాదేవి రంగనాథ స్వామిల కళ్యాణం ఆలయ కమిటి ఆధ్వర్యంలో గురువారం వైభవంగా జరిగింది. ఇట్టి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజనదేవి దంపతులు పాల్గొనగా పురోహితులు రమాకాంత్ వేదమంత్రోచ్చరణాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి గోదాదేవి రంగనాథ స్వామిల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు. కాగా భక్తులు ఆధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవం తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మహాజన్ నర్సింలు, మహాజన్ శివకుమార్, సుతారి అంజయ్య, ఆర్మూర్ పోచయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌చారి, జగదీశ్వర్, ప్రవీణ్‌రావు, రాములు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

**మెట్‌పల్లి మండలంలో...:** మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో గోదా రంగనాథుల కళ్యాణం గురువారం వైభవంగా నిర్వహించారు. ఇట్టి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజనదేవి దంపతులు పాల్గొనగా పురోహితులు వేదమంత్రోచ్చరణాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి గోదాదేవి రంగనాథ స్వామిల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు. కాగా భక్తులు ఆధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవం తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో అనంతకిషన్ రావు దంపతులు, ఎంపిపి మారు సాయిరెడ్డి, వైస్ ఎంపిపి రాజేంధర్, నరసింహచారి, ఇల్లెందుల కృష్ణమాచారి, మనార్‌లు పాల్గొన్నారు.

# ధర్మపురి క్షేత్రాన్ని సుందరీకరణంగా తీర్చిదిద్దుతాం

మొదటి పేజీ తరువాయి...



లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతియేటా నిర్వహించే స్వామివారి కళ్యాణం కోసం స్థానిక చింతామణి చెరువు సమీపంలో పుట్టబంగారం కోసం ఏర్పాట్లు నిర్వహించే స్థలం వద్ద రూ.15 లక్షల నిధులతో ఆర్చ్ సాలాహారం, కాంపౌండ్‌వాల్ నిర్మాణం కోసం శంఖుస్థాపన నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ సమీపన గల ఎస్‌డిఎఫ్ నిధులకు సంబంధించి పది లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఫౌంటేన్, గాంధీ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్షేత్రాభివృద్ధికోసం గ్రామస్తులు అందిస్తున్న సహకారం అభినందనీయమని, క్షేత్ర అభివృద్ధి కోసం మరిన్ని నిధులతో అభివృద్ధికి కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఎంపీపీ చిట్టిబాబు, జడ్పీటీసీ సభ్యురాలు అరుణ, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్‌పర్సన్ ఇందారపు రామయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్, టిఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కంటి వెలుగు ప్రజల్లో వెలుగులు నింపాలి

### -ఎంపీపీ చంద్రయ్యగౌడ్

కోనరావుపేట,ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకవచ్చిన కంటి వెలుగు ప్రజల్లో వెలుగులు నింపాలని ఎంపీపీ చంద్రయ్యగౌడ్ అన్నారు. గురువారం కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశమందిరంలో కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లతో కంటి వెలుగు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగి కంటి వెలుగు ప్రతి ఒక్కరికి చేరాలన్నారు. మొదట కార్యక్రమం పై గ్రామంలో డప్పు చాటింపు చేసేలా



పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసు కోవాల న్నారు. డప్పు చాటింపు చేయించని కార్యదర్శుల పై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా అధికారులు గ్రామాల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమం పై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వంద రోజులు నిర్వహించే ఈ కార్యక్రమానికి వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు అందుబాటులో ఉండి కంటి వెలుగును ప్రజల దరికి చేర్చాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో రాజు, మండల వైద్యాధికారి వేణుమాధవ్, సర్పంచ్‌లు మల్యాల దేవయ్య, కెందె గంగాధర్, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజవంతం చేయాలి

### ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి

పెగడపల్లి - ప్రభాతవార్త :



కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్ పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపిటీసీ సభ్యులు, కార్యదర్శులకు అవగహన కల్పించారు. ఈ సందర్బంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రజలకు కంటి వెలుగుపై అవగహన కల్పించి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయించాలన్నారు. కంటి సైట్ ఉన్న వారికి ఉచితంగా కళ్లద్దాలు అందిస్తారన్నారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో మంచి కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ రెండవ విడత ఈ నెల 18 న ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేంధర్, వైధ్యాధికారి నరేష్, సూపర్‌వైజర్ జయశీల ఎపీయం సమత, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీ సభ్యులు, కార్యదర్శులు , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కన్నాల డీలర్ బర్తపై 6ఏకేసు నమోదు

### - రేషన్‌దుకాణంలో 39క్వింటాళ్ల బియ్యం వ్యత్యాసం

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని కన్నాల గ్రామంలోని రేషన్‌దుకాణంలో గురు వారం మంథని తాహాసీల్దార్ బండి ప్రకాశ్ ఆదేశాల మేరకు ఆర ఐ రాజిరెడ్డి తనిఖీ చేయగా 39.40క్వింటాళ్ల బియ్యం వ్యత్యాసం రావటంతో డీలర్ పోయిల పుష్పలత భర్త శ్రీనివాస్‌పై 6ఏ కేసు నమోదు చేసినట్లు ఆర్ఐ రాజిరెడ్డి తెలిపారు. కన్నాల గ్రామంలోనలి 3606003 రేషన్ దుకాణంలోని బియ్యం స్టాకులో వ్యత్యాసం ఉందని ఫిర్యాదు మేరకు విచారణ జరుపగా 39.40క్వింటాళ్ల బియ్యం తేడా రావటం పట్ల డీలర్ భర్త శ్రీనివాస్‌పైన 6ఏ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ షాపు నిర్వాహణ గుంజపడుగు రేషన్‌డీలర్ సాగర్‌కు అదనపు భాద్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్బంగా అందరికి సరుకులు అందేవిధంగా చూడాలని ఆయన అన్నారు. రేషన్‌దుకాణాల్లో పేదలకు అందాల్సిన బియ్యంలో అవినీతికి పాల్పడితే వారిపైన క్రిమినల్ కేసులు నమోదుచేస్తామని తాహసీల్దార్ బండి ప్రకాశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల తాహసీల్దార్ ఎం. మహేశ్, పుడ్ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలోని కాకతీయ పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి వేడులకు ఘనంగా నిర్వ హించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులను వివిధ వేషదారణలో అల రించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు భోగిపండుగను పురస్కరించుకుని విద్యార్థులకు బోగిపండ్లు పోసి ఆశీర్వదించారు. అనంతరం భోగిమంటలు వేసి పొంగలి తయారు చేశారు. అనంతరం నిర్వహించిన రంగవల్లి కార్యక్రమంలో పాల్గొన్నవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ ప్రదీప్‌రెడ్డి, డైరక్టర్లు రవికిరణ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, శ్రవణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కాకర్లపల్లి గ్రామంలో...**

మండలంలోని కాకర్లపల్లి గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలను విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు నిర్వహించారు. విద్యార్థులు ముగ్గులు వేసి బోగిమంటల చుట్టు చేరి కేక్‌లు కట్ చేసుకున్నారు.అదేవిధంగా సంక్రాంతి పాటలకు విద్యార్థులు నృత్యాలు చేశారు. విద్యార్థులకు పండుగల విశిష్టత తెలియజేయటానికి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టామని ప్రధానోపాధ్యాయుడు లావుడ్యా రమేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మల్లేశ్వరి, లలిత త తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త :

కరీంనగర్ జిల్లా గ్రంథాలయంలో స్వామి వివేకానంద 160వ జయంతి, జాతీయ యువజన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్‌గౌడ్ స్వామి వివేకానంద చిత్ర పటానికి పూల మాలలు వేసి



నివాళ్ళర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... యువతకు మార్గదర్శకులు భారతదేశ ఖ్యాతిని యువశక్తి బలాన్ని ప్రపంచానికి తెలియచేసిన మహానాయకుడు స్ఫూర్తి ప్రధాత వివేకానంద అని కొనియాడారు. విద్యార్థులు మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి చేరేలా కష్టపడాలని పిలుపునిచ్చారు. అనవతరం యువతను ఉత్తేజ పరుస్తూ సామాజిక సేవ చేస్తున్న వొడ్నాల రాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగులు సరితారెడ్డి, నాగభూషణం, మల్లేశం, రాజమల్లయ్య, కవిత, గౌతమి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## తెలుగు పద్య ప్రక్రియలో కల్వల రాజశేఖర్‌రెడ్డికి గౌరవం

చిగురుమామిడి, ప్రభాతవార్త




అంతర్జాతీయ ఢిల్లీ సంస్థ ' రైటర్స్ పెన్' ఆధ్వర్యంలో అంతర్జాలంలో నిర్వహించిన తెలుగు కవితలు, పద్యాలు, వ్యాసాల విభాగాల పోటీలలో చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కవి, గాయకుడు, రచయిత కల్వల రాజశేఖర్‌రెడ్డి పద్య ప్రక్రియలో ప్రథమ స్థానంలో గెలుపొందినట్లు నిర్వాహకులు మెరిట్ సర్టిఫికేట్ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా పద్య ప్రక్రియలో మొదటి స్థానంలో నిలిచిన రాజశేఖర్‌రెడ్డిని గ్రామ సర్పంచ్ సన్నీల్ల వెంకటేష్, ఎంపిటీసీ కోమటిరెడ్డి చంద్రకళ రాంగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ అన్నాడి మల్లిఖార్జున్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి సూర్య, గ్రామస్థులు తదితరులు అభినందించి ఘనంగా సత్కరించారు.

## విద్యుత్‌షాక్‌తో గొర్రె మృతి

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని కాకర్లపల్లి గ్రామంలో గురువారం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు తగిలి గొర్రె మృతిచెందింది. కాకర్ల పల్లి గ్రామానికి చెందిన మాదర బోయిన ఓదెలు కు చెందిన గొర్రె రొడ్డు పక్కన మేస్తు పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌కు తగలటంతో అక్కడికక్కడే మృతిచెందింది. ఈ గొర్రె విలువ దాదాపు రూ. 25వేల వరకు ఉంటుందని తనకు ప్రభుత్వం నుండి పరిహారం అందించే విధంగా చూడాలని బాధితుడు అధికారులను వేడుకుంటున్నాడు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

పాలకుర్తి, ప్రభాతవార్త.



రాజీవ్ రహాదారిపై గురు వారం మధ్యాహ్నాం జరిగిన రోడ్డు ప్రమాదంలో సుల్తానా బాద్‌కు చెందిన దత్తాత్రేయ రైస్ మిల్లు యాజమాని ధైత శ్రీనివాస్ (68) అక్కడికక్కడే మృతి చెందాడు. గోదావరిఖని నుంచి బసంతనగర్ రాఘవపూర్ రైల్వే స్టేషన్‌కు బొగ్గు లోడ్‌తో వస్తున్న టిప్పర్ ధర్మారం క్రాస్ రోడ్డు వద్దకు వస్తున్న క్రమంలో పెద్దపల్లి వైపు నుంచి గోదావరిఖనికి వస్తున్న ధైత శ్రీనివాస్‌ను టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ధైత శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. రోడ్డు డైవర్షన్ ఉన్న కారణంగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బసంతనగర్ ఎస్ఐ తాడవేని శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన తహశీల్దార్‌ను సన్మానించిన ప్రజాప్రతినిధులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం తహశీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కె.వరంధన్‌ను ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు గురువారం శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వరంధన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పులిపాక నగేష్, నెత్తెట్ల మహేందర్, మేడగోన సతీష్ గౌడ్‌తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# మంథని సింగిల్‌విండో ద్వారా 3.39లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరణ

**- రూ.60కోట్ల వ్యాపారం, రూ.47కోట్లు రైతుల ఖాతాల్లో జమ -సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని సహకార సంఘం ద్వార 3.39లక్షల క్వింటాళ్ల వరిధాన్యం సేకరించటం జరిగిందని వీటితో సంఘం రూ.60కోట్ల మేర వ్యాపారం చేసి రూ.47కోట్లు రైతుల ఖాతాల్లో జమచేయటం జరిగిందని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. గురువారం సహకార సంఘం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలోని అత్యధికంగా 34 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్న సంఘం మంథని సహకార సంఘమని ఆయన అన్నారు. రైతులు దళారుల బారిన పడకుండా జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు మండలం లోని ప్రతి గ్రామం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగింద న్నారు. ధాన్యం కొనుగోల్లు సక్ర మంగా జరిగేలా



తగుచర్యలు ఎప్పటి కప్పుడు తీసుకు న్నామని కల్లాల వద్ద లారీల సమస్య, బార్దాన్ సమస్య లేకుండా చూసుకు న్నామ న్నారు . 34 వరిధాన్యం కొను గోలు కేంద్రాల ద్వార ఇప్పటి వరకు 3850 మంది రైతులు నుండి 3లక్షల 39వేల 36 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి రూ.68.13కోట్ల వ్యాపారం చేసినట్లు ఆయన తెలిపారు. వీటిలో రైతుల బ్యాంకుల ఖాతాల్లో రూ. 47.71కోట్లు జమ చేయటం జరిగిందన్నారు. త్వరలో మిగిలిన వారికి చెల్లించటం జరుగు తుందన్నారు. మంథని సింగిల్‌విండో ద్వార వరిధాన్యం కొనుగోలు విషయంలో సహకరించిన జడ్పీచైర్మన్ పుట్ట మధు, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ సహకార శాఖ మాని టరింగ్ అధికారి ముఫాసర్‌తో పాటు కేంద్రాల ఇంఛార్జీలు ట్యాప్ అపరేటర్లు తో పాటు ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మాణిక్ రావు ఠాక్రేను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్జెల స్వామి

పెగడపల్లి - ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రేను గురువారం ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జెల స్వామి హైదరాబాద్‌లో గాంధీభవన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పరిస్థితుల గూర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొల్లి స్వామి, కొమురయ్య ముదిరాజ్, సంతోష్, ప్రభాకర్, కిషన్ రావు ఉన్నారు.

## విజ్ డమ్ విద్యా భారతి విద్యా సంస్థలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

కొడిమ్యాల ప్రభాత వార్త:




కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్ డమ్ విద్యా భారతి విద్యాసంస్థలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు, ఇందులో భాగంగా బుధవారం రోజున విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది, విద్యార్థినులు రంగురంగులతో చాలా అందంగా ముగ్గులు వేయడం జరిగింది, అదే విధంగా గురువారం రోజున పల్లెల్లో జరిగే విధంగా ముందస్తు సంక్రాంతి సంబరాలను అందంగా ముగ్గులు వేసి భోగి మంటలు పెట్టి, కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏలేటి మమత నర్సింహారెడ్డి, పాఠశాల యాజమాన్యం దీకొండ అశోక్, ఇక్బాల్‌ఖాన్, వర్డు సభ్యులు దీకొండ చంద్రశేఖర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులుపాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో 6వ తరగతికి దరఖాస్తుల ఆహ్వానం

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2023 విద్యాసంవత్సరానికి గాను మండలంలోని 6వ తరగతి చదువుకునే విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 15 వరకు ఆఖరు తేది కావడంతో, దరఖాస్తు చేసుకున్న ఫారాలను ఆదర్శ పాఠశాలలో అందజేయాలన్నారు. ఏమైనా సందేహాలుంటే నేరుగా పాఠశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ సాగర్ పేర్కొన్నారు.

## ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



మున్సిపల్ పరిధిలోని స్థానిక స్వప్న కాలనీలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులతల్లిదండ్రులు మరియు విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పిల్లల చేత నృత్య ప్రదర్శనలు, హరిదాసులు, పిట్టలదొరలు, నాటిక ప్రదర్శనలు గాలిపటాలు పిల్లల వేషధారణలు మరియు భోగిమంటలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి గట్టయ్య, డైరెక్టర్ సంజీవ్, ప్రిన్సిపల్ కృష్ణప్రియా, ఆంటోని, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల అధ్యాపకబృందం, పాఠశాల సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని జోగిన్‌పల్లి, కల్లూర్, అయా గ్రామాలల్లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వివేకానందకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి వివేకానందుని అదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాల న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దుంపల నర్సు రాజనర్సయ్య, వనత దువుల అంజయ్య, ఉపసర్పంచులు బద్దం తిరుపతి, సంకే రాకేష్, అయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, యువకులు, పాల్గొన్నారు.

## నూతన సూపర్ లగ్జరీ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని బస్‌డిపోలో నూతనంగా మంజూరు అయిన సూపర్ లగ్జరీ బస్సును కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఆర్టీసి సేవలను



వినియోగించుకుని సురక్షితంగా ప్రయాణాలను కొనసాగించి గమ్య స్థానాలను చేరుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి అధికారులతో పాటు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకనంద జయంతి వేడుకలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని మద్దులపల్లి గ్రామంలో గురువారం బిజెపి పార్టీ అధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకనంద జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. బిజెపి మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి మాట్లాడుతూ వివేకనందుని ఆశయా సాధనకు యువత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం, బతికపల్లి ఎంపిటిసి సభ్యులు చింతకింది అనసూర్య, నాయకులు కొత్తూరి బాబు, మర్రిపెల్లి గంగాధర్, నేదరి సాయిక్రిష్ణ, పెంట నరేందర్, చింతకింది కిషోర్‌కుమార్, సాయిల్ల తిరుపతి, అంజన్న, మైన రమేశ్, మ్యాకల మల్లేష్, గట్టయ్య, పూసాల శ్రీను, సాయి, మధు, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :

స్థానిక అల్ఫోర్స్ విద్యా సంస్థల కేంద్ర కార్యాలయంలో స్వామి



వివేకానంద 160వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ నరేందర్‌రెడ్డి స్వామి వివేకానంద చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ... నేటి యువతకు స్వామి వివేకానంద ఆదర్శనీయులని, ఆయన భోదనలను ఆచరించినట్లైతే అద్భుత విజయాలను సాధించవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరు స్వామి వివేకానందున్ని స్ఫూర్తిగా తీసుకొని ఏర్పరచుకున్న లక్ష్యాలను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలిచి అభివృద్ధికి చేయూతనివ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విప్రో సంస్థకి ఎన్నికైన అక్షయ విద్యార్థిని

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :

గత డిసెంబర్‌లో జాతీయ స్థాయిలో జరిగిన విప్రో సంస్థ నిర్వహించిన ఇంటిగ్రేటేడ్ లర్నింగ్ ప్రొగ్రాంకు అక్షయ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని నితిషా ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ రవీంద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విప్రో సంస్థలో స్కాలర్ ట్రైని ఉద్యోగంతో పాటు



ఉన్నత విద్యాభ్యాసానికి స్కాలర్‌షిప్‌ని గెలుచుకున్నారు. విద్యార్థినులకు నిర్వహిస్తున్న ప్రత్యేక నైపుణ్య శిక్షణా కార్యక్రమాలతో ఉద్యోగాల ఎంపికలలో రాణిస్తున్నారని, జాతీయ స్థాయిలో తమ కళాశాల విద్యార్థిని ప్రతిభ కనబరిచి, ఉద్యోగానికి ఎన్నిక అవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజా, టిపిఓ సంతోష్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# బిసిలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలి

### -బిఎస్పి జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి



మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త : బిసిలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని బిఎస్పి జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో నిర్వహించిన బహుజన సమాజ్ పార్టీ సమీక్ష సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మద్దెల నారాయణ మాట్లాడుతూ బిసిలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని బిఎస్పి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే డిఎస్సి ప్రకటించి టీచరు పోస్టులను భర్తీ చేయాలని, ఉద్యోగులకు పిఆర్సీ వెంటనే ప్రకటించాలని దళితులందరికి దళితబంధు స్కీం పార్టీలకు అతీతంగా ఇవ్వాలని గ్రామాల్లో సర్పంచ్‌లు చేపట్టిన పనులకు వెంటనే బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ మొబైల్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హ్యాకింగ్ చేయడాన్ని సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచేత విచారణ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు బొల్లంపల్లి సంపత్‌కుమార్, దేవ్‌సింగ్, కోల రాములు, గోరుమంతుల ప్రభాకర్, విజయ్, భీమన్న, బోనగిరి అమర్, తదితరులు పాల్గొన్నారు.

## అనాథలకు చేయూతనందించిన శ్రీ చైతన్య విద్యార్థులు

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కృష్ణానగర్‌లో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో గల ఆరవ తరగతి, ఎనిమిదవ తరగతి విద్యార్థులు వివేకానంద జయంతిని పురస్కరించుకొని వాల్మీకి ఆశ్రమంలో గల అనాథ విద్యార్థులకు ఆహార పదార్థాలను అందజేశారు.సమాజసేవే ధ్యేయంగా ప్రతీకిన వివేకానంద జయంతిని అనాథ బాలల మధ్య,శ్రీచైతన్య విద్యార్థులు జరుపుకోవడం, వారికి ఆహార పదార్థాలు అందజేయడం చాలా సంతోషంగా ఉందని, శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ సచిన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భీం వంశీకృష్ణ, సిబిఎస్ ఇంచార్జీ గంగాధర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



బైపాస్ రోడ్‌లోని తపోవన్ హైస్కూల్‌లో ఘనంగా వివేకానంద జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని వివేకానంద చిత్రలేఖన పోటీలు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పలువురు విద్యార్థులు వివేకానంద వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులను కరస్పాండెంట్ బహుమతులతో అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అనుమల్ల శ్యామ్,ప్రిన్సిపల్ శ్వేత,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జెడ్పిటిసి బాదినేని రాజేంధర్

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల బుగ్గారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం లో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏర్పాటు చేసిన సమావేశంలో జెడ్పి టిసి బాదినేని రాజేంధర్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గొప్ప ఆలోచనతో కంటి సమస్యతో బాధపడుతున్న ప్రజలకు ప్రతి గ్రామంలో క్యాంపులు నిర్వహించి కలిసికట్టుగా ప్రజా ప్రతినిధులు,అధికారులు విజయవంతం చేయాలని కోరారు.కంటి సమస్యతో బాధపడుతున్న ప్రజలను కంటి వెలుగు సెంటర్లో తీసుకువచ్చి టెస్టులు జరిగే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ తిరుపతి మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రహమాన్, మద్దునూర్ ఎంపిటిసి గాలిపెల్లి మహేష్,ఎంపిఓ అఫ్జల్ మియా, డిప్యూటీ తాహ శీల్దార్ వివిధ గ్రామాల సర్పంచ్, ఎంపిటిసిలు, ఏఎన్ఎం ఆశ వర్కర్లు, మహిళా సిఎలు,గ్రామ కార్యదర్శులు,వివిధ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాల్లో ప్యాషన్ నమః కార్యక్రమం

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని కళ్యాణి టెక్నో పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా గురువారం రోజున ప్యాషన్ నమఃఅనే నూతన కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాలలోని పిల్లలు భారతదేశంలోని అన్ని ప్రాంతాలలోని ప్రజల ఆచార వ్యవహారాలను సాంప్రదాయాలను వారు ధరించే దుస్తులను కళ్ల కట్టినట్లుగా చూపారు.అనంతరం సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను తెలిపారు.ఈ కార్యక్రమంలో పిల్లలు ముగ్గులు వేసి వాటిలో గొబ్బెమ్మలను నిలిపి రకరకాల ధాన్యపు గింజలను వేశారు.పలువురు విద్యార్థులు హరిదాసుల వేషాలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ రెహమాన్ ప్రిన్సిపల్ జీవన్,వైస్ ప్రిన్సిపల్ శృతి,ఉపాధ్యాయ బృందం,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుని జీవితం యువతకు ఆదర్శం

### అసిస్టెంట్ ప్రొఫెసర్ సాయి మధుకర్

గొల్లపల్లి,ప్రభాతవార్త :



స్వామి వివేకానంద జీవితం నేటి యువతకు ఆదర్శమని జగిత్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సాయి మధుకర్ పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని గురువారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సాయి మధుకర్ హాజరై మాట్లాడుతూ స్వామి వివేకానంద పయనించిన బాటను విద్యార్థులు ఎంచుకోవాలన్నారు.భారత దేశ ఔన్నత్యాన్ని,ప్రపంచ దేశాలకు స్వామి వివేకానంద చాటి చెప్పాడని కొనియాడారు.అనేక దేశాలు వివేకానందుని జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని పరిపాలన కొనసాగిస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపల్ కెొట్టె తిరుపతి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రేమిడి మల్లారెడ్డి, కళాశాల అధ్యాపకులు వెంకటకృష్ణారెడ్డి, ప్రసాద్, తిరుపతిరెడ్డి, తిరుపతి, బాలరాజు, శ్రీనివాస్, రాంప్రసాద్, రాజకుమార్, నాగలక్ష్మి,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :

కరీంనగర్ పట్టణంలోని హనుమాన్‌నగర్‌లోని బ్లూబెల్స్ పాఠశాలలో గురువారం నిర్వహించిన సంక్రాంతి సంబురాలు అంబరాన్ని అంటాయి. పాఠశాల ఆవరణలో బంతిపూల తోరణాలు, అందమైన రంగవల్లులు, బొమ్మల కొలువులతో అందంగా అలంకరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునిత - మనోహర్‌రెడ్డి సంక్రాంతి పండుగ గొప్పతనాన్ని వివరించారు. చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. చిన్నారుల హరిదాసుల వేషాధారణ అందరిని విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు

### బహుమతుల ప్రధానం చేసిన ఎస్సై దత్తాద్రి

గొల్లపల్లి,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా ఎస్పీ సింధూ శర్మ ఆదేశాల మేరకు,స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని, గొల్లపల్లి మండల కేంద్రం లోని జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో, స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు.క్రీడా పోటీ లలో గెలుపొందిన విద్యార్థులకు గొల్లపల్లి ఎస్సై దత్తాద్రి చేతుల మీదుగా బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్,అధ్యాపక బృందం,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలి

### కళాశాల ప్రిన్సిపల్ కొంక వేణుగోపాల్

సారంగాపూర్,ప్రభాతవార్త :



స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని,యువత ముందుకు నడవాలని కళాశాల ప్రిన్సిపల్ కొంక వేణుగోపాల్ అన్నారు.జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో గురువారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపల్ కొంక వేణుగోపాల్ మాట్లాడుతూ వివేకానంద స్వామి యొక్క గొప్పతనం,జీవిత చరిత్ర,వివేకానంద అందించిన ప్రపంచానికి కర్మయోగం,రాజయోగం,వేదాంతయోగం గురించి విద్యార్థులకు వివరించారు.వివేకానంద యువతనుద్దేశించి రాసిన కొన్ని పుస్తకాల గురించి చెబుతూ,నేటి యువతే దేశానికి భవిష్యత్తు,యువకులకు ఉండవలసిన లక్షణాలు,చదువు పట్ల శ్రద్ధ ఎలా ఉండాలో విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.వివేకానందుని స్ఫూర్తిని కొనసాగిస్తూ,సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని చెడువైపు పోకుండా నేటి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని,మంచి వైపు చదువు వైపు ఉపయోగించుకోవాలని సూచించారు.ఏబివిపి పూర్వ రాష్ట్ర నాయకులు శోభన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎబివిపి నాయకులు తూకుంట్ల రాజు,శ్రీధర్, రాజేంధర్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# డివిజన్‌లో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్‌లోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీం పట్నం మండలాల్లో వివేకానంద జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహానికి ట్రస్మా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని స్వామి వివేకాంద విగ్రహానికి బిజెపి ఆధ్వర్యంలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అలాగే స్వామి వివేకానంద విగ్రహానికి కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అలాగే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి బిఎస్పి జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం



ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశాన్ని జాగృతం చేయడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండ్‌లలో యోగ, వేదాంత శాస్త్ర ములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయం చేసిన వ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. భారతదేశాన్ని ప్రేమించి భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులలో స్వామి వివేకానంద ఒకరని అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం ఆయనకు బ్రహ్మరథం పట్టిందన్నారు. స్వామి వివేకా నంద చేసిన సేవలకు గుర్తింపుగా 1984లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్స వంగా ప్రకటించిందని తెలిపారు. పేరు ప్రఖ్యాతులు సంపా దించారాని కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు అల్లూరి మహేందర్, ఇల్లెందుల రాజు, శ్రీకాంత్, తిరుపతిరెడ్డి, బెజ్జారపు శ్రీనివాస్, అందె మారుతి, జెట్టి లక్ష్మణ్, బిజెపి నాయకులు సురభి నవీన్‌కుమార్, బొడ్ల రమేష్, దొనికెల నవీన్, బొడ్ల గౌతమ్, పోచయ్య, ఎన్ఎస్ఎస్ అధికారి, బిఎస్పి నాయ కులు కోల రాములు, ప్రభాకర్, ఉపన్యాసకులు విజయలక్ష్మి, నర్సయ్య, మహేశ్వరి, ఝాన్సీ, రాజు, రాజన్న, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## యువత వివేకానందున్ని ఆదర్శంగా తీసుకోవాలి

**- జడ్పీ చైర్మన పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



యువత స్వామివివేకానందున్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. గురువారం వివేకానందుని జయంతి సందర్భంగా బస్టాండ్ వద్ద ఉన్న వివేకానందుని విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాలు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ వివేకానందుని ఆదర్శాలు అందరికి మార్గదర్శకంగా ఉంటాయన్నారు. ఆయన చూపిన స్ఫూర్తి, పోరాట పటిమ ప్రతి ఒక్క యువకుడు అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు వివేకానందున్ని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత చదువులు చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహకమిటి చైర్మన్ బెజ్జంకి డిగంబర్, ముని ్సపల్ వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత, ఎంపిపి శంకర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో వివేకానంద జయంతి

కొడిమ్యాల ప్రభాత వార్త:

వివేకానంద స్వామి 160 వ జయంతి ఉత్సవాల్లో భాగంగా కొడిమ్యాలలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి



పూలమాల వేసి ఘనంగా జయంతి ఉత్సవాలు జరుపడం జరిగింది, అలాగే కూడలిలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాన్ని ఘనంగా జరుపడం జరిగింది, అలాగే తదనంతరం పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చల్ల శ్రీనివాస్‌రెడ్డి, ఆకునూరు తిరుపతి, దన్నపునేని రామచంద్రరావు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి వడ్లకొండ బుచ్చిరాములు, ఎర్రోజు శ్రీనివాస్‌చారి, నీలగిరి గంగారావు, యువ మోర్చా అధ్యక్షులు పీసరి నాగరాజు, కోలకాని సాయిబాబా, కార్యదర్శి గుంటుక అంజి, యువ మోర్చా ఉపాధ్యక్షులు చొక్కాల నరేష్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు అంకం మహేందర్, యువ మోర్చా నాయకులు పాసికంటి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడలతోనే క్రీడాకారుల ప్రతిభకు గుర్తింపు

**- జడ్పీచైర్మన్ పుట్ట మధు**

మంథని రూరల్ - ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంత క్రీడలతోనే క్రీడాకారుల ప్రతిభ వెలుగులోకి వస్తుందని అదేవిధంగా క్రీడాకారులను ప్రోత్సహించే బాధ్యత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. గురువారం మండలంలోని బిట్టుపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కీ॥శే॥ పోగుల ఓదెలు స్మారకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంటును ఆయన ప్రారంభించి క్రీడాకారులకు టీషర్టులను పంపిణీ చేశారు. అనంతర ఆయన మాట్లాడుతూ కన్నవారిని ప్రేమించే తత్వం ఉన్నవారు అందరిని ప్రేమగా చూసుకుంటారని తండ్రి జ్ఞాపకార్థ పోగుల రవి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు ఆడినవారు నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని ఆయన అన్నారు. బిట్టుపల్లి గ్రామ యువకులు క్రీడల్లో ప్రతిభ సాధించి మండల, జిల్లా స్థాయిలో గుర్తింపు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పోగుల సదానందం, బుద్దార్థి రవి, ఎంపిపి కొండ శంకర్,సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు తగరం శంకర్‌లాల్, అంబీరు బాపు, రాగినేని కుమార్, నరేశ్, గంగుల శంకర్, కట్టకోల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని వేదవ్యాస హైస్కూల్లో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైస్ ఎంపీపీ శిరీష అనిల్ జూకంటి ముగ్గుల పోటీలో విజేతగా నిలిచిన పోటీదారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయం, కట్టుబొట్టు గురించి తెలిపినప్పుడే విద్యార్థులు దేశాభివృద్ధికి తోడ్పాటు అవుతారన్నారు. అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి జే.అనూష,ద్వితీయ బహుమతి గోలి శ్రీలత,తృతీయ బహుమతి అల్యూమిని వేదవ్యాస,లకు బహుమతులు అందజేశారు. అలాగే పోటీలో పాల్గొన్న 30 మంది మహిళలకు చీరలను సంక్రాంతి కానుకగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఉమామహేశ్వర్,డైరెక్టర్ దివాకర్, ప్రిన్సిపాల్ సదయ్య, దేవమణి, సరిత,ఏ. లావణ్య,అర్చన, జమున, జీ.లావణ్య,రమ్యశ్రీ,సంధ్యారాణి,శ్రీకాంత్,స్వాతి, వేణుగోపాల్; శ్రీలేఖ, స్వరూప, రాములు, రమేష్, అశోక్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఖాదీ బోర్డు అమ్మకాలపై సిబిసిఐడిచే విచారణ చేపట్టాలి

**-బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి ఖాదీ బోర్డుకు చెందిన పూడూరు కిషన్ నగర్ భూముల అమ్మకాలపై సిబిసిఐడిచే విచారణ జరిపించాలని బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కోట్లాది రూపాయలకు అక్రమంగా ఖాదీ ఆస్తులను అమ్మి దోచుకున్నారాని ఖాదీ భూములు కేవలం చేనేత కార్మికులకు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ఆస్తుల అమ్మకాల తెర వెనుక ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రధాన పాత్ర పోషించారాని ఆరోపణలు వెలువడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే స్పందించకపోవడం వెనుకల ఉన్న మతలబు ఏమిటిని బిజెపి ప్రశ్నిస్తుందని తెలిపారు. మెట్‌పల్లి ఖాదీ బోర్డుకు చెందిన దాదాపు 200సెంటర్ల కాంప్లెక్స్‌కు మున్సిపల్ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టారని ఖాదీ బోర్డుకు ఎమ్మెల్యే చైర్మన్‌గా ఉన్నారాని మున్సిపల్ అధికారులు ఎమ్మెల్యేకు తొత్తుగా మారి అవినీతి అ క్రమాలకు పాల్పడ్డారాని తెలిపారు. పేదోడు ఒక 100గజాల్లో ఇళ్ళు నిర్మిస్తే వేలాది రూపాయలు వసూలు చేసే అధికారులు ఖాదీ బోర్డుకు చెందిన దాదాపు 200సెంటర్లు అక్రమంగా నిర్మాణం చేపడితే ఎటువంటి చర్యలు తీసుకోవకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. బిజెపి నాయకులు చెట్లపల్లి సుకేందర్‌గౌడ్, గుంటుక సదాశివ్, బిజెవైఎం రాష్ట్ర నాయకులు దొనికెల నవీన్, సుంకెట విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## జువ్వాడి ఆధ్వర్యంలో ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావడానికి నిరంతరం కృషి చేస్తున్నారాని తెలిపారు. గాంధీ కుటుంబంలో పుట్టి కాంగ్రెస్ పార్టీలో ఒక సామాన్య కార్యకర్తలగా ప్రియాంక గాంధీ పని చేస్తున్నారాని తెలిపారు. జోడో యాత్రలో రాహుల్ గాంధీకి తోడుగా నడుస్తున్నారాని తెలిపారు. అనతంరం గ్రామంలో గోదాదేవి రంగనాథుల స్వామి వారి కళ్యాణంలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి ఆధ్వర్యంలో జువ్వాడి నర్సింగారావుని ఘనంగా సన్మానించారు. ఈ కార ్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లూరి మహేందర్‌రెడ్డి, క్రాంతి, జంగిటి రాజేందర్, క్యాతం చిన్నరెడ్డి, రామంజునం, శంకర్, మెట్‌పల్లి పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, ఇబ్రహీంపట్నం మండలాధ్యక్షుడు శ్రీకాంత్, నిర్మల, జెట్టి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# వివేకానందుడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**-మంథని సీఐ సతీష్**

**కుట్టు మీషన్ల పంపిణీ చేసిన సింగరేణి వెల్ఫేర్ అసోసియన్**



*రామగిరి, జనవరి12, ప్రభాతవార్త*

స్వామి వివేకానందుడి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మంథని సీఐ గడిగొప్పుల సతీష్ గురువారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని సింగరేణి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియన్ (ఎస్అండ్ పీసీ) ఆధ్వర్యంలో 161వ జయంతి వేడుకలను కాస్తూర్భా పాఠశాల్లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గోన్నా మంథని సీఐ గడిగొప్పుల సతీష్, ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మినారాయణలు ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళు ర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ ప్రతిష్ఠతను ప్రపంచవ్యాప్తం చేసిన చైతన్యమూర్తిని ఆయనన్నారు. ప్రతిఒక్కరూ వివేకానందుడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోని ఎంచుకున్న లక్ష్యా లను చేరుకోవాలన్నారు. అనంతరం సింగరేణి సంస్థ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియన్ (ఎస్అండ్ పీసీ) ఆధ్వర్యంలో రెండు కుట్టు మిషన్లు ముఖ్యఅతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు తక్కళ్ళ రాములు, ప్రధానకార్యదర్శి పులిపాక రాజన్న, ఉపాధ్యక్షులు పోతరాజు శ్రీనివాస్, ట్రేజరనీ కారుపాకల సుధాకర్, జాయింట్ కార్యదర్శి పోన్నం సదయ్య, కార్యదర్శి నీల గోపాల్, ఎక్యూటీవ్ సభ్యులు మోరె శ్రీనివాస్, తదితరులున్నారు.

## చట్టాలపై అవగాహన కల్గియుండాలి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



విద్యార్థులు చట్టాలపై అవగాన పెంపోందించుకోవాలని జిల్లా జడ్జి శ్రీలత అన్నారు.గురువారం విద్యానగర్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ బాలికలకు జరుగుతున్న సమస్యలపై పోరాడాలని అన్నారు.రాజ్యాంగంలోని హక్కులను తెలుసుకోవాలని అన్నారు.పిల్లల నిర్భంద విద్య చట్టాము ఉందని అన్నారు.చుట్టు పక్కల్లో ఎమరైన చిన్న పిల్లలు చదువుకోకుండా ఇండ్లలో పని చేస్తుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకరావలని అన్నారు.బాల్య వివాలు చట్ట విరుద్ధం అన్నారు.విద్యార్థులు మొబైల్ వాడకంలో జాగ్రతలు పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యయిరాలు భాగ్య రేఖ,న్యాయ విజ్ఞన సదస్సు సభ్యుడు చింతోజ్ భాస్కర్,ఉపాధ్యాయిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటివెలుగుపై సన్నాక సమావేశం

*రామగిరి, జనవరి12, ప్రభాతవార్త*



మండలంలోని ప్రజాపరిషత్తు కార్యయలంలో ఎంపిపి ఆరెళ్ళి దేవక్క అధ్యక్షతన కంటివెలుగు కార్యక్రమం నిర్వహణపై సన్నాక సమావేశంను గురువారం నిర్వహించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని అన్ని గ్రామాల్లోని సర్పంచ్, ఎంపిటీసీ, కార్యదర్శుల, వివిధ అధికారులతో సమావేశంను నిర్వహించారు. ఈసమావేశంలో పాల్గోన్నా ఎంపిపి దేవక్క మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య మంత్రి రాజకీయ కోణంలో కాకుండా ప్రజల కోణంలో ఆలోచించారన్నారు. అందులో భాగంగానే రెండోవిడత కంటివెలుగు కార్యక్రమంను 18నుంచి నిర్వహించాలనే ఆదేశించారని తెలిపారు. ఈసందర్భంగా రామగిరి మండలంలో కంటివెలుగు కార్యక్రమంను విజయవంతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో జెడ్పిటీసీ మ్యాదరబోయిన శారధ, మండల ప్రత్యేకాధికారి సాయినాథ్, ఎంపిడీఓ రమేష్, ఎంపిఓ కాటం భాస్కర్, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, కార్యదర్శులు, తదితర అధికారులున్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన కల్పించాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ**

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రజలకు విసృత ప్రచారం, అవగాహన కల్పించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు.గురువారం మున్సిపల్ కార్యాలం యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ అంబాసిడర్లుగా గుడ్ల రవి,గజవాడ స్వరుపను మున్సిపల్ చైర్‌పర్సన్ కళ,మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య నియమించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ దేశంలోనే అదర్శవంతమైన పట్టణంగా ఉండేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆన్నారు. సామాజిక కార్యక్రమాల ద్వారా సర్వేక్షణ్ నియమాలను పాటించే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ, పత్తిపాక పద్మ, గెంట్యాల శ్రీనివాస్,గడ్డం లత,దిడ్డి మాదవి,కో ఆప్షనల్ సభ్యులు సలీం, నాయకులు పాల్గొన్నారు.

## తపాలా ఖాతాలపై ఖాతాదారులకు అవగాహణ

*రామగిరి, జనవరి12, ప్రభాతవార్త*



పోస్టు ఆఫీస్ ఖాతాలపై ఖాతాదారులకు పెద్దపల్లి జిల్లా పోస్టల్ ఇన్స్‌పెక్టర్ మోహన్ గురువారం అవగాహణ కల్పించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీ పోస్ట్ ఆఫీస్ కార్యలయంలో ఆవరణలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైనా ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా పోస్ట్ ఆఫీస్ అందింస్తున్న వివిధ సేవలను ఖాతాదారులకు వివరించారు. అదే విధంగా పోస్టల్ భీమా, తదితర పథకాలపై వివరించారు. అదే విధంగా పలువురు నూతనంగా పోస్టల్ భీమాను చేయించుకున్న వారికి భీమా పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో సెంటీనరీకాలనీ పోస్ట్ మాస్టర్, వనం రవీందర్‌రావు, ఎస్‌కె.జాహుర్, శ్రీను, శీరిష, శ్రీనివాస్, అనిల్,రాజ్‌కుమార్, మనోజ్, తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన కోరేపు వెంకటరాజమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు జెట్టి సతీష్,కేసీఆర్ సేవాదళం రాష్ట్రం ఉపాధ్యాక్షుడు జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా వెంటనే స్పందించి మృతురాలి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదలం మండల ఉపాధ్యక్షుడు వేషనేని సతీష్‌యాదవ్,గొల్ల కనకయ్య,బొల్లంతయ్య సంపత్, వెంకటేశం, రాజయ్య,వేల్పుల గట్టయ్య,శ్రీనివాసులు పాల్గొన్నారు.






## ఘనంగా స్వామి వివేకనంద జయంతి వేడుకలు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



సిరిసిల్ల పట్టణంలో స్వామి వివేకనంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గురువారం సహస్ర జూనియర్ కళాశాలలో వివేకనంద జయంతి సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ దేశా భవిష్యత్‌ను తీర్చిదిద్దె సత్తా కేవలం విద్యార్థులకు ఉందన్నారు.ప్రతి వ్యక్తి జీవితంలో అత్యున్నత స్ధాయి ఎదగటానికి వివేకనంద సూక్తులు మార్గదర్శనం అన్నారు.కళాశాలలో నిర్వహించిన వ్యాస రచన పోటిలలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నరేష్,అనిల్,పవన్ కుమార్ విద్యార్థుల పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

*సిరిసిల్ల టౌన్, జనవరి 12, ప్రభాతవార్త :*



సిరిసిల్ల పట్టణంలోని అశోక్‌నగర్‌లో వివేకానంద విద్యానికేతన్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు వేసిన రంగవల్లులు అందరిని అలరించాయి. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు సిరిసిల్ల సెస్ డైరెక్టర్ దిడ్డి రమాదేవి శ్రీనివాస్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దిడ్డి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ బుచ్చారావు, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాల్లో సంక్రాంతి వేడుకలు

*రామగిరి, జనవరి12, ప్రభాతవార్త*



మండలంలోని కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పాఠశాల్లో అంగరంగా వైభవంగా ముందస్తుగా సంక్రాంతి పండుగ వేడుకల్ని యజమాన్యం గురువారం నిర్వహించింది. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలోని కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముందస్తుగా సంక్రాంతి వేడుకల్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల్లోని పిల్లలకి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈపోటీల్లో పలువురు విద్యార్థులు అస్తకిగా పాల్గోన్ని సంక్రాంతి పండుగ సంప్రదాయం, సంస్కృతిని తెలియజేసేలా పలు ముగ్గులను వేశారు. ఈపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు స్థానిక సర్పంచ్ గంట పద్మ, రామగిరి మహిళ ఎస్సై దివ్యలు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీధర్ బాబు, అనిల్‌కుమార్, రంజిత్‌రెడ్డి, మహిళ ఉపాధ్యాయులు ప్రశాంతి, శారధ, జ్యోతి, రాణి, తదితరులున్నారు.

# గోదావరిఖనిలో మూడు రోజుల ముందుగానే 'సంక్రాంతి' శోభ





**- పోటా పోటీగా ముగ్గుల పోటీలు - ఎమ్మెల్యే వర్సెస్ జడ్పిటిసి**

**- రెండు వైపులా భారీగా పాల్గొన్న మహిళలు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో సంక్రాంతి పండుగ ఉత్సవాలు మూడు రోజుల ముందుగానే మొదలయ్యాయి. రాష్ట్రంలోని మహిళా లోకానికి చల్లని చలిలో మహిళలు అత్యంత ఉత్సాహంగా పోటీ పడి ముగ్గులు వేసుకునే ముగ్గుల పోటీలు ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. కొన్ని స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే ఈ ముగ్గుల పోటీలు ఈ సారి రాజకీయ నాయకులు వారి వారి ఉనికిని ప్రదర్శించుకునే స్థాయిలో జరిగాయి. ముగ్గుల పోటీలు సంక్రాంతి పండుగ సందర్భంగా రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి మొదలు పెట్టారు. ఆ తరువాత రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కూడా ముగ్గుల పోటీలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రామగుండం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో విజయమ్మ ఫౌండేషన్ ద్వారా ఈ ముగ్గుల పోటీలు గోదావరిఖని ఆర్జి 1 జిఎం కాలనీ గ్రౌండ్‌లో విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇక పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి సింగరేణి స్టేడియంలో నిర్వహించారు. ఈ రెండు చోట్ల ముగ్గుల పోటీలు విజయవంతంగా జరిగాయి. చాలా మంది మహిళలు ఉత్సాహంగా అధిక సంఖ్యలో పాల్గొనడం గమనార్హం. మొత్తం మీద కందుల సంధ్యారాణి నిర్వహించిన పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొన్నారని చెప్పవచ్చు. అయితే ఇందులో ఎమ్మెల్యే విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతిగా మొదటి స్థానానికి 50వేల రూపాయలు, ద్వితీయ స్థానానికి 30వేల రూపాయలు, తృతీయ స్థానానికి 10వేల రూపాయలు, కన్సోలేషన్ కింద 5వేల రూపాయల చొప్పన ప్రకటించారు. ఇక జడ్పిటిసి కందుల సంధ్యారాణి నిర్వహించి పోటీలలో ప్రథమ బహుమతిగా 30వేల రూపాయలు, ద్వితీయ బహుమతిగా 20వేల రూపాయలు, తృతీయ బహుమతిగా 10వేల రూపాయలు ప్రకటించారు. కాగా ఈ ముగ్గుల పోటీలలో విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోటీలలో ప్రథమ బోయిన పద్మకు 50వేల రూపాయలు, ద్వితీయ రేవెల్లి రశ్మితకు 30వేల రూపాయలు, తృతీయ శనిగరపు హేమలతకు 10వేల రూపాయల నగదు బహుమతులు అందజేశారు. మరో ఇద్దరికీ ప్రోత్సాహక బహుమతులుగా 5వేల రూపాయల చొప్పన అందజేశారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ చీర బహుమతి అందించారు. కార్యక్రమానికి ఆర్జి 1 జిఎం కల్వల నారాయణ, గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్ ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఇక జడ్పిటిసి కందుల సంధ్యారాణి నిర్వహించి పోటీల్లో మొదటి బహుమతిగా ఆసం లతకు 30వేల రూపాయలు, ద్వితీయ బహుమతిగా రాజేశ్వరికి 20వేల రూపాయలు, తృతీయ బహుమతిగా డి.వనితకు 10వేల రూపాయలు నగదు బహుమతులు అందజేశారు. మొత్తం మీద ముగ్గు పోటీలు మహిళలకు మంచి ప్రోత్సాహం, ఆనందాన్ని కలిగించింది. ముగ్గులు ఆకర్షణీయమైన ఆలోచన కలిగించే విధంగా ఉన్నాయి. పలువురు ప్రముఖులు పోటీలలో పాల్గొన్న వారందరినీ అభినందించారు.

# మాస్టర్ ప్లాన్‌పై పునరాలోచించాలి

**- రైతులకు నష్టం కాకుండా ఇతర మార్గాలు ఆలోచించాలి**

**- రిక్రియేషన్,ఇండ్రుసియల్ జోన్ల నుండి - రైతుల భూములను ఉపసంహరించాలి**

**- రైతుల పట్టా భూములు తీసుకోవద్దు - కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాలలో మాస్టర్ ప్లాన్‌ను మున్సిపాలిటీకే పరిమితం చేయాలని,పాలకులు,ప్రత్యామ్నాయంపై దృష్టి సారించాలని,రిక్రియేషన్,ఇండస్ట్రియల్ జోన్ల నుండి రైతుల భూములను ఉపసంహరించాలని,రైతుల పట్టా భూములు తీసుకోవద్దని కరీంనగర్ ఉమ్మడి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో గురువారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఎమ్మెల్యే బాధ్యత తీసుకొని ప్రభుత్వానికి నివేదించి,మాస్టర్ ప్లాన్ ఉపసంహరింపజేయాలన్నారు.ప్రభుత్వ భూములు ఉండగా,పట్టా భూముల్లో జోన్లు ఏర్పాటు చేయడంలో ఆంతర్యం ఏమిటనీ,పార్కుకు,ఆట స్థలాలు,పరిశ్రమల కోసం ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములను పరిశీలించాలన్నారు.రైతులు తమ హక్కులు కాపాడుకోవడం కోసం కాంగ్రెస్ మద్దతు ఉంటుందన్నారు.జగిత్యాల మున్సిపాలిటీ ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్‌లో మున్సిపాలిటీ పరిధిని మించి పరిసర గ్రామాలు నర్సింగాపూర్, తిమ్మాపూర్, తిప్పన్నపేట, హస్నాబాద్, లింగం పేటను చేర్చడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు,లక్షలాది రూపాయల విలువైన భూములను రిక్రియేషన్,ఇండస్ట్రియల్ జోన్లో చేర్చడంతో రైతులు తమ భూములపై హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.ప్రభుత్వ భూములపై ఎందుకు దృష్టి సారించడం లేదన్నారు.ప్రభుత్వ భూములు ఉండగా రైతుల పట్టా భూములను జోన్‌లలో ఎందుకు చేర్చారు అని ప్రశ్నించారు.నర్సింగాపూర్ గ్రామంలో 437/112/2 లో సుమారు 220.4 ఎకరాల భూమిలో రిక్రియేషన్ ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు.తిమ్మాపూర్‌లో 363 సర్వే నంబర్లో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందన్నారు.యావర్‌రోడ్డు విస్తరణకు 2017 జూన్ 30 నాటికే జీవో జారీ చేసినా,కాంగ్రెస్ పాలనలో చేపట్టకుండా అడ్డుకున్నారన్నారు.ప్రభుత్వానికి పరిశ్రమలు ఏర్పాటు చేయాలనే సంకల్పం ఉంటే మూసివేసిన చక్కెర ఫ్యాక్టరీని పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు.నిర్మాణాత్మక సూచనలు పరిగణలోకి తీసుకోవాలని,ప్రతి పక్షాలపై ఆరోపణలు నెట్టిపబ్బం గడుపుకోవద్దని హితవు పలికారు.యావర్‌రోడ్డు 40 ఫీట్ల నుండి 60 పీట్లకు విస్తరించాలని,కాంతి భవన్ నుండి సర్దార్ సత్రం వరకు,పాత బస్టాండ్ నుండి గంజ్ రోడ్డ్ వరకు,బాలాజీ థియేటర్,తహశీల్ చౌరస్తా విస్తరించామని గుర్తు చేశారు.అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని,తాము అభివృద్ధిని ఆహ్వానిస్తామని అన్నారు.ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ఎమ్మెల్యే బాధ్యత తీసుకోవాలన్నారు.ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి,మాస్టర్ ప్లాన్‌లో సూచించిన జోన్ల పరిధిలోని గ్రామాలను ఉపసంహరించుకున్నట్లు ప్రకటింపజేయాలని,మాస్టర్‌ప్లాన్ మున్సిపల్‌కే పరిమితం చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పిసిసి సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం, బండ శంకర్,మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య,లైశెట్టి విజయ్,భారతపు గంగన్న,ఏనుగుల రమేష్,బండారి చంద్రయ్య,కందుల గంగారాం, లైశెట్టి రాజన్న,మ్యాడ రెడ్డి,మైదాం ధర్మయ్య, ప్రశాంత్, తిప్పన్నపేట గ్రామ రైతులు,యువకులు,కాంగ్రెస్ నాయకులు మొజొాయిద్దిన్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్,రమేష్‌రావు,జున్ను రాజేంధర్, మన్సూర్, పుప్పాల అశోక్, గుండా మధు, విజయ్, లక్ష్మణ్, గంగాధర్, నేహాల్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న మినీ ఏటీఎమ్ సర్వీసులు

**- ఒక పెన్షన్ ఇస్తే రూ.36 హాంఫట్**

**- పర్యవేక్షణ కరువై అడ్డగోలు వసూల్లు**

**- పట్టించుకోని అధికారయంత్రాంగం**

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ఆసరాగా ఇస్తున్న పెన్షన్‌లను కొందరు అక్రమార్కులు ధనార్జనే ధ్యేయంగా ఒక పెన్షన్ ఇస్తే రూ.36 అక్రమంగా వసూలు చేస్తున్నారని సదరు పెన్షనర్‌లు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. పండుటాకుల్లాంటి ముసలోల్ల నుండి పెద్ద మొత్తంలో వసూలు చేయడం చాలా బాధాకరమైన విషయమని, వారిని పట్టించుకొనే వారులేక కొందరు వృద్దులు, వికలాంగులు, వితంతువులు కేవలం ఈ పెన్షన్ డబ్బులపైనే ఆధారపడి బతుకుతున్నారని, అలాంటి వారికి ప్రభుత్వం చేయూతగా ఇస్తున్న పెన్షన్‌లపై అడ్డగోలు చార్జీలు వసూలు చేయడం సిగ్గుచేటని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇలా ఇష్టం వచ్చినట్లు ఎంతైనా వసూలు చేసుకోవచ్చన్న నేపథ్యంలో ఇలాంటి మినీ ఏటిఎం సర్వీసులు పుట గొడుగుల్లా పుట్టు కొస్తున్నాయని, ఇకనైనా ప్రభుత్వ అధికారులు మేల్కొని పర్యవేక్షణ కరువై అడ్డగోలుగా పుట్టు కోస్తున్న మినీ ఏటీయంలపై దృష్టి సారించి, వారి అక్రమ వసూల్లకు కళ్ళెం వేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.




# పెన్షనర్లను గౌరవించాలి

**- జిల్లా ట్రెజరీ అధికారి సి.హెచ్.సోఫియా**



**జగిత్యాల,ప్రభాతవార్త:** పెన్షనర్లను ప్రతి ఒక్కరూ గౌరవించాలని జిల్లా ట్రెజరీ అధికారి సిహెచ్ సోఫియా అన్నారు. గురువారం సమీకృత కలెక్టర్ కాంప్లెక్స్ లోని జిల్లా ట్రెజరీ అధికారి చాంభర్‌లో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన 2023 క్యాలెండర్లు,డైరీలను జిల్లా ట్రెజరీ అధికారి ఆవిష్కరించారు. సోఫియా మాట్లాడుతూ 30 ఏండ్లకు పైగా ప్రజలకు,ప్రభుత్వంకు అహర్నిశలు సేవలు అందిస్తూ,ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలను అందించారని కొనియాడారు.తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు పెన్షనర్స్ ఇంటింటికి తిరుగుతూ వారి లైఫ్ సర్టిపికేట్స్ వివరాలను ట్రెజరీ శాఖకు పంపడాన్ని అభినందించారు.జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ పెన్షనర్స్ సమస్యల పరిష్కారానికి ,సంక్షేమం కోసం రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేస్తున్నామన్నారు. టిఉద్యోగుల జేఏసి అనుబంధ అసోసియేషన్‌గా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంఘంగా తమ అసోసియేషన్ వినతి మేరకు,జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుల చొరవతో త్వరలో జిల్లా కేంద్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల, పెన్షనర్ల, జర్నలిస్టులకు నగదు రహిత వైద్య సేవల కోసం వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా అసిస్టెంట్ ట్రెజరీ అధికారి మధు,సబ్ ట్రెజరీ అధికారి గణేష్, సహాయకులు రవి, జిల్లా పెన్షనర్స్ అధికారి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహా అధ్యక్షుడు పిసి.హన్మంతరెడ్డి, ఉపాధ్యాక్షులు యాకూబ్, ప్రకాష్, రాజేశ్వర్, నారాయణ, జిల్లా, డివిజన్, మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్రీడలలో గెలుపు ఓటములు సహజం

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** క్రీడలలో గెలుపు ఓటములు సహజమని గెలిచినవారు సంబర పడవద్దని,ఓడిన వారు బాధపడద్దని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద స్టేడియంలో జిల్లా యువజన, క్రీడా శాఖ, పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువజన దినోత్సవాల ముగింపు కార్యక్రమానికి హాజరై క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. అనంతరం విద్యార్థులు వేసిన రంగ వల్లులులను తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా.నరేష్, డిఎస్‌పి ప్రకాష్,సిఐ కిషోర్, కౌన్సిలర్ శివ కేసరి బాబు,అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవిత సమస్యలే మనకు పరిష్కారం చూపెడతాయి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జీవితంలో ఎదురయ్యే సమస్యలే మనకు పరిష్కరం చూపెడతాయిని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.జాతీయ స్థాయిలో ఎంపికైన విద్యార్థులను,టీచర్లును జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గురువారం కలెక్టరేట్ చాంబర్‌లో అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో తయారు చేసిన ప్రాజెక్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఎంచుకున్న అంశాములు దైనందిన జీవితంలో ఎంతో ఉపయోగకరమూనవి అన్నారు.నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలు వారికి పరిష్కరం చూపెడతాయని అన్నారు.జిల్లా ఎగ్జిబిట్స్ నేషనల్ కి ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఎగ్జిబిట్‌లో మార్పులు చేయుటకు నిపుణుల సలహాలు తీసుకొని జాతీయ స్థాయిలో ఎంపిక అయ్యేట్లు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈవో రాధకిషన్, సైన్స్ అధికారి దేవయ్య, హెచ్ఎం భాగ్యరేఖ, నారయణ, మహేష్, దోర్నాల భూపాల్ రెడ్డి, నవీన్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# యువతరం స్వామి వివేకానంద సూర్తితో ముందుకెళ్లాలి:తోట్ల తిరుపతి

**రామగిరి, జనవరి12, ప్రభాతవార్త:** నేటి యువతరం భారతీయ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన మహనీయుడు స్వామి వివేకానంద సూర్తితో ముందుకెళ్లాలని మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ గురువారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని సెంటీనరీకాలనీ స్వామి వివేకానంద విగ్రహం వీరేశ్వర యూత్ ఆధ్వర్యంలో వద్ద నిర్వహించిన 161వ స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన విగ్రహంకు పూలమాల వేసి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలు ఎదుగుతారని అన్నారు. స్వామి వివేకానంద దేశ విదేశాల్లో చేసిన ప్రసంగాలపై విద్యార్థులు అవగాహనను పెంచుకోవాలని సూచించారు. అదే విధంగా భారతీయ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన ఆయన సూర్తితో ముందుకెళ్లాలని యువతరం ముందుకెళ్లాలని సూచించారు. ఈ వేడుకల్లో వీరేశ్వర యూత్ ఫౌండర్, స్థానిక ఎంపిటీసీ కొప్పుల గణపతి, తదితర నాయకులు మహిళ నాయకురాలు మల్లేశ్వరి, ఉమా, బండారి సదానందం, ఈగ ప్రశాంత్, ఉడుత శంకర్, సిద్ధంరాంనారాయణ, బొంకూరి రవి, శ్రీకాంత్, అజయ్, శేఖర్,రమేష్, బిఎస్‌పి మంథని నాయకులు జనగామ రవి, ఐఎన్‌టీయూసీ నాయకులు రవీందర్, తదితర నాయకులున్నారు.

బిజెపి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు: మండలంలోని సెంటీనరీకాలనీ స్వామి వివేకానంద విగ్రహం వద్ద బిజెపి ఆధ్వర్యంలో 161వ వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా పూలమాల వేసి వారు



చేసిన సేవలను బిజెపి నాయకులు మూల్మురి శ్రీనివాస్ కొనియాడారు. ఈకార్యక్రమంలో కళధర్‌రెడ్డి, తొట్ల రాజు, తీగల శ్రీధర్, తదితరులున్నారు..

ప్రగతి హైస్కూల్‌లో వేడుకలు: మండలంలోని కల్వచర్ల గ్రామంలోని ప్రగతి హైస్కూల్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకల్ని పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వమహించింది. వేడుకలల్లో భాగంగా వివేక స్వామినంద కృషిని విద్యార్థులకు వివరించారు. అదే విధంగా ముందస్తుగా సంక్రాంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, కరెస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుల బృందంలున్నారు.

# ఖోఖోలో ప్రతిభ చాటిన మండల విద్యార్థి

**- అభినందించిన సెస్ చైర్మన్ చిక్కాల రామారావు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు కలిపి రాజమండ్రిలో సిబిఎస్ఈ సెంట్రల్ ఏజీకేషన్ వారు నిర్వహించిన క్లస్టర్ టోర్నమెంట్‌లో ఖోఖోలో తంగళపల్లి మండలం గండిలచ్చపేట గ్రామానికి చెందిన సింగిల్విండో డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్ కుమారుడు బండి అభిరామ్ యాదవ్ ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. ఖోఖోలో గెలుపొంది బ్రౌంజ్ మెడల్ సాధించడంతో పాటు మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నాడు. మండలానికి చెందిన అభిరామ్ ఖోఖోలో గెలుపొందడం పట్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు అభిరామ్ యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఆటలతో పాటు చదువులో మరింతగా రాణించి అన్ని రంగాల్లో ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు పెద్దూరు



తిరుపతి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బల్లెపు సిద్దన్న, సతీష్ యాదవ్, బాపురెడ్డి, వేణు, రామగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేటిఆర్‌పై అవాకులు, చెవాకులు పేలితే ఊరుకునేది లేదు

**- బిఆర్ఎస్ యువజన నాయకులు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** మంత్రి కేటిఆర్‌పై బిజెపి నాయకులు అవాకులు, చెవాకులు పేలితే చూస్తూ ఊరుకోం అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ యూత్ జిల్లా నాయకుడు సిలివేరి చిరంజీవి అన్నారు. తంగళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ రాష్ట్ర సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్న కేటిఆర్‌పై బిజెపి నాయకులు చిల్లర మల్లర మాటలు మాట్లాడడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న అన్యాయంపై నిధులు కేటాయింపులో చూపెడుతున్న వివక్షను ప్రజాక్షేత్రంలో కేటిఆర్ ఎండగడుతుంటే బిజెపి నాయకులకు భయం పట్టుకుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి తెలంగాణ నుంచి నలుగురు ఎంపీలు ఉండి రాష్ట్రానికి ఏ ఒక్క పెద్ద ప్రాజెక్టు జాతీయ హోదాను తీసుకురాకపోగా ప్రజలను రెచ్చగొడుతూ అసత్యపు ప్రచారాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద ఎత్తున ఉద్యోగ నోటిఫికేషన్ కేసీఆర్ ఇస్తుంటే తెలివి లేని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఇన్ని నోటిఫికేషన్లు ఇచ్చి యువతను మాకు దూరం చేస్తున్నారని అనడం సిగ్గుచేటు అన్నారు. కరీంనగర్ ఎంపీగా గెలిచి సిరిసిల్ల నియోజకవర్గానికి ఎన్ని నిధులు తెచ్చాడో బహిరంగ చర్చకు మేము సిద్ధం మీరు సిద్ధమా అని సూటిగా ప్రశ్నించారు. కేటిఆర్ సిరిసిల్లకు ఏం చేశాడో కళ్ళకు కట్టినట్లు ప్రజలకు కనబడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి కొత్తవి ఏవీ ఇవ్వకుండా ఉన్నవి రద్దు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నది దీనిపై మాట్లాడే దమ్ములేని బిజెపి నాయకులు కేసీఆర్ కేటిఆర్‌లపై మాట్లాడుతున్నారని అన్నారు. మరోసారి స్థానిక బిజెపి నాయకులు కేటిఆర్‌ను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని ప్రజాక్షేత్రంలో రాబోయే ఎన్నికల్లో మీకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ అధ్యక్షుడు నక్క ప్రేమ్, పొన్నాల చక్రపాణి, ఇమ్మనేని అమర్‌రావు, పన్యాల శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

**- యువకులు క్రీడల పై ఆసక్తి కనబరచాలి**
**- వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, యువకులు క్రీడల పై ఆసక్తి కనబరచాలని వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ అన్నారు. గురువారం కోనరావుపేట మండల కేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకోని నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు. యువకులు చెడు వ్యసనాల బారిన పడకుండా క్రీడలు ఎంతో దోహదపడుతుంటాయని అన్నారు. అందుకే తెలంగాణ ప్రభుత్వం ఊరూర క్రీడాప్రాంగం ఏర్పాటు చేసిందన్నారు. దానిని ప్రతి ఒక్క యువకుడు ఉపయోగించుకోవాలన్నారు. అంతేకాకుండా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఎన్నో పోలీసు ఉద్యోగులు పడుతున్నాయని, వాటిని యువకులు సాధించేలా సాధన చేయాలన్నారు. తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేస్తూ, సమాజాభివృద్ధి కోసం పాటు పడాలన్నారు. ఈ పోటీలకు 16 జట్లు రాగా, అందులో మామిడిపల్లి మొదటి బహుమతి సాధించగా, రెండో స్థానంలో వట్టిమల్ల నిలిచింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేఖ, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో రామకృష్ణ,ఎస్ఐ రమాకాంత్ ,ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాలదేవయ్య, సర్పంచ్‌లు వంశీరావు, గంగాధర్, ఆయా గ్రామాల క్రీడకారులు పాల్గొన్నారు.





# మోడల్ స్కూల్ అడ్మిషన్లకు ఆన్‌లైన్ ధరఖాస్తులు షురూ

**- దరఖాస్తులకు గడువు ఫిబ్రవరి 15, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 16న**
**- 6వ తరగతిలో 100సీట్లు, మిగిలిన తరగతుల్లో ఖాళీల ఆధారంగా**




**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలోని మాడల్ స్కూల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను 6నుండి 10వ తరగతి వరకు అడ్మిషన్ల కొరకు అర్హులైన విద్యార్థుల నుండి ఆన్‌లైన్ ధరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్ గురువారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ 6వ తరగతిలో 100 సీట్లకు గానూ, 7,8,9,10 తరగతుల్లో మాత్రం ఖాళీల ఆధారంగా సీట్ల భర్తీ జరుగుతుందని అన్నారు. ఆసక్తి, అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ ధరఖాస్తులు చేసుకోవటానికి చివరి తేదీ ఫిబ్రవరి 15కాగా, ప్రవేశ పరీక్ష తేదీ ఏప్రిల్ 16వ తేదీ అని తెలిపారు. ఆన్‌లైన్ చేసుకున్న ధరఖాస్తులు గానీ కావల్సిన ధృవపత్రాలు గానీ పాఠశాలలో సబ్మిట్ చేయవలిసిన అవసరం లేదని, సీటు పొందిన తర్వాత మాత్రమే కావాలని అన్నారు. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణతతో బాటు ర్యాంకు ఆధారంగా, కేటగిరి వారిగా మాత్రమే సీట్లను భర్తీ చేయడం జరుగుతుందని, ఏ తరగతిలో అయినా ప్రవేశం పొందగోరు విద్యార్థులు ప్రవేశ పరీక్షలో తప్పనిసరిగా ఉత్తీర్ణత, ర్యాంకును బట్టి మాత్రమే సీటు కేటాయిస్తారని ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్ తెలుపుతున్నారు.

# తెలంగాణ కోసం నిలబడుదాం

**- బొగ్గు బ్లాకుల వేలాన్ని ఆపే వరకు పోరాటం నిర్వహిస్తాం**
**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఉద్యమాలు, పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కోసం ఏ స్థాయిలో పోరాటాలకైనా సిద్ధంగా ఉండాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కార్మికులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో కొనసాగుతున్న సింగరేణిని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికి కార్మికులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2ఎ గనిపై ఏర్పాటు చేసిన బాయి బాట కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. సింగరేణి అస్థిత్వాన్ని రూపుమాపేందుకు కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన విధానాలకు పూనుకుంటోందని ఆరోపించారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అమలవు తున్న సంక్షేమ పథకాలను ఓర్వలేకనే ఇలాంటి దుశ్చర్యలకు కేంద్రం పాల్పడుతుందని అన్నారు. సింగరేణిలో జాతీయ కార్మిక సంఘాలు, జాతీయ పార్టీలు పోగొట్టిన వారసత్వ హక్కును తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సిఎం కెసిఆర్ వారసత్వపు హక్కును సాధించారని అన్నారు. అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి సిఎం కెసిఆర్ నిర్దిష్టమైన ప్రణాళికలను రూపొందిస్తున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వ మోసపూరిత విధానాలకు చరమగీతం పాడే సమయం వచ్చిందని అన్నారు. కార్మికులు, ప్రజలందరూ పార్టీలకు అతీతంగా యూనియన్‌లకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చి, కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం యూనియన్‌లో చేరిన పలువురికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, టిబిజికెఎస్ నాయకులు గండ్ర దామోదర్ రావు, జాహిద్ పాషా, మంద రమేష్, వడ్డెపల్లి శంకర్, పుట్ట రమేష్, తోట శేషగిరి, దేవ వెంకటేశం, దొరగండ్ల మల్లయ్య, అయిలి శ్రీనివాస్, నాయిని శంకర్, కార్పొరేటర్లు, నాయకులున్నారు.

# ఘనంగా అలిశెట్టి ప్రభాకర్ జయంతి వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త :**
అక్షర సూరీడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. అలిశెట్టి ప్రభాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " తెలుగు కవిత్వంలో పరిచయం అక్కరలేని కవి అలిశెట్టి ప్రభాకర్. తెలుగు సాహితీ లోకంలో మర్చిపోలేని కవి. 'రాశిలో కన్నా వాసి' గొప్పదన్నట్లుగా ఎంతకాలం బతికాం అన్నది ముఖ్యం కాదు ఎలా బతికాం ఎందరి జ్ఞాపకాల్లో నిలిచిపోయామో ముఖ్యమైనట్లుగా తన జీవితాన్ని ఉదాహరణ చేసి చూపించిన కవి అన్నారు. అలిశెట్టి 1956 జనవరి 12న జన్మించిన అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి ఒకేరోజు కావడం విశేషం. పదవ తరగతిలోనే కవితలు రాయడం, చిత్రాలు వేయడం అలవాటు చేసుకున్నాడు. 18 ఏళ్ల ప్రాయంలోనే తన కవిత్వాన్ని చిన్న పదాలతో గొపప అర్థాన్ని ఇచ్చే అలతి పదాలతో అనంత అర్థాలు చెప్పి



అనల్పమైన వాక్యాలతో శబ్దశక్తిని, తన చిత్రాలతో మహా ఇతివృత్త శక్తిని అందించాడు. జగిత్యాల జైతయాత్ర సమయంలో దోపిడీ చిహ్నాలపై 'మంటల జెండాలు' ఎగురవేసి దశ దిశ నిర్దేశిస్తూ పరిష్కారం చూపించారన్నారు. దోపిడీదారుల చేతిలో నలిగిపోతున్న మోదుగు పూల వనంలో పద క్షిపణులు పూయించి యోధులకు అందించాడని, తన చిత్ర కవితలతో సంచలనం సృష్టించి, సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఈ శిథిల ప్రపంచాన్ని పున:నిర్మించే ప్రతి విద్యార్థికి అంకితం ఇచ్చాడన్నారు. అక్షరాన్ని ఆయుధం చేసి తన కవిత్వాన్ని ప్రాణవాయువుగా మార్చి నింపాలని తపించాడని, అక్షరనేత్రం తెరిచి ఆనాటి 'దొర'తనంపై ఆగ్రహించాడని, అలిశెట్టి సిద్దాంత గ్రంథాల సారమేది వడబొయ్యకున్నా సిద్దార్థుడు వదిలి వెళ్ళిన ఈ రాజ్యమ్మిది నెత్తుటి దారల్ని కడిగేందుకు కవిత్వం ఆయుధంగా చేసుకున్నాడని, ప్రభాకర్ 'సిటీలైఫ్'లో నగర జీవితాన్ని, నాణేనికి రెండోవైపును అందించి దినపత్రికల శైలినే మార్చివేసిన సందర్భమది. అలిశెట్టి క్యాన్సర్‌తో పోరాడాడు తప్ప కాసులు వెతుక్కోలేదు. తాను రాసిన కవితలు సినిమాల్లో వాడుకోవడానికి కానీ, సినిమాలకు రాయడం గానీ ప్రభాకర్‌కు ఇష్టం ఉండేది కాదని, సినిమా కవిగా మారి ఉంటే ఆర్థిక సమస్యల నుంచి బయటపడవచ్చని తెలిసిన సమాజం కోసం రాస్తానని ప్రకటించారని, విప్లవోద్యమాల సమయంలో జగిత్యాల గడ్డమీద పుట్టిన ప్రభాకర్ కవితాకాశంలో 'ఎర్ర పావురాలు', 'మంటల జెండా' ఎగురవేశాడన్నారు. రక్తరేఖలుగా మళ్లీమళ్లీ ప్రసరించారు. తన కవితా చిత్ర ప్రదర్శనలతో ఈ సమాజాన్ని అంగుళమైనా కదిలించగలననే ఆశతో చివరి శ్వాస వరకు బతికారు అలిశెట్టి ప్రభాకర్. మరణం అలిశెట్టి చివరి చరణం కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ర్యాకం రవి, రొండి చంద్రకళ, స్వప్న, మమత, భూజ్యోతి పాల్గొన్నారు.

# వివేకానందుడి ఆశయ సాధనకు కృషి చేయాలి

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం మల్యాల గ్రామంలో స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలను గురువారం వివేకానంద యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, తహసీల్దార్ మహమ్మద్ మజీద్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ప్రతియొక్క యువతకు ఆదర్శం స్వామి వివేకానంద అని, వివేకానందుని ఆశయాలతో ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడప రఘుపతి, విక్కుర్తి లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, ఉపసర్పంచులు పడిగెల గౌతమి, చిర్రం తిరుపతి, నాయకులు ఎర్రం మహేష్, కారండ్ల మధుకర్, మార్త సత్తయ్య, చిలుక పెంటయ్య,



బత్తుల కమలాకర్, స్వామి వివేకానంద సేవా సమితి సభ్యులు కృష్ణ, లోకోజి సతీష్, మధుసూదన్, రమేష్, రాజు, మధు, వెంకటేష్, సుధాకర్, శ్రీనివాస్, గంగాధర్, అంజయ్య, సాయి కృష్ణ, రాములు, అనిల్,పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పత్తిపాక నాగరాజు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలను అందంగా తీర్చిదిద్దారు. చిన్నారులు వివిధ వేషధారణలో ఆకర్షించారు. రాధాకృష్ణులు,



వెంకటేశ్వరస్వామి-గోదాదేవి అలవేలు మంగ, హరిదాసు తదితర వేషధారణలు చూపరులను ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణలో వేసిన ముగ్గులు, భోగి మంటల వేడుకలు ఆకర్షించాయి. ప్రధానోపాధ్యాయులు నాగరాజు మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి వేడుకలు నిర్వహించడం ద్వారా పిల్లలకు తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహనతో పాటు గౌరవం పెరుగుతుందన్నారు. ఈ వేడుకల నిర్వహణపై అవగాహన కల్పించడం విద్యలో భాగమేనని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో పిల్లలు గాలిపటాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా పోస్టల్ ఇన్స్పెక్టర్ దయానంద్**

**చందుర్తి, ప్రభాతవార్త :**
పోస్టాఫీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ దయానంద్ అన్నారు. పోస్టాఫీసు సేవలు, పథకాలపై గురువారం చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద ప్రజల సౌకర్యం కోసం పోస్టాఫీసు పలు పథకాలను, ఇన్సూరెన్స్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు. పోస్టాఫీసు యొక్క పథకాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర



మంలో జిల్లా అధికారి ఆంజనేయులు, బిపిఎంలు దివ్య, రాచర్ల సత్యనారాయణ, మోహన్ నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముందస్తు సంక్రాంతి సంబరాలు



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలంలో పలు పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి పండుగలను నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులచే పతంగులను ఎగురవేయించారు. అలాగే విద్యార్థులచే ముగ్గులు వేయించారు. రంగరంగుల ముగ్గులు వేసి ముగ్గుల్లో బొబ్బెమ్మలను పెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విక్కృతి లక్ష్మీనారాయణ, నాయకులు పులి సత్యంగౌడ్, మల్లేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇది కేవలం కంటి వెలుగు కార్యక్రమమే కాదు

**- నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపే కార్యక్రమం - ఎంపీపీ పడగల మానస - రెండోదశ కంటి వెలుగు సన్నాహక సమావేశంలో మాట్లాడిన ఎంపీపీ**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు



కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పడగల మానస మాట్లాడుతూ రెండోదశ కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లోకి వచ్చే మెడికల్ టీంలకు ప్రజాప్రతినిధులందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో లచ్చాలు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వేణుగోపాల్‌రావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తిదాయకం స్వామి వివేకానంద

**- ఎంపీపీ పడగల మానస**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో



ఎంపీపీ పడగల మానస, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, స్వామి వివేకానంద గెటప్‌లో ఉన్న బాలుడి చేత ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేయించారు. ఇందులో ఎంపీపీ మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతి, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రాజన్న, పట్టణ అధ్యక్షుడు జగన్, ఆనందం, హమీద్, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

## సెస్ చైర్మన్ చిక్కాలను కలిసిన మండల ఉపసర్పంచుల ఫోరమ్



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
సెస్ చైర్మన్‌గా నియామకమైన చిక్కాల రామారావును తంగళపల్లి మండల ఉపసర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరు తిరుపతి, మండల ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద యువతకి ఆదర్శప్రాయుడు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా రజక సంఘం అధ్యక్షుడు దుబ్బాక రమేష్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ యువత అందరూ స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత వివేకానందునిని స్ఫూర్తిగా తీసుకోవాలి

**-- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు**



జమ్మికుంట, ప్రభాత వార్త:

వివేకానందుని జీవితం యువతకు స్ఫూర్తి దాయకం కావాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. వివేకానందుని 160వ జయంతిని పురస్కరించుకుని బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో గురువారం జమ్మికుంటలో వివేకానందుని విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ... యువ శక్తి అణు శక్తి కంటే బలమైనదని యువజన చైతన్యమే లక్ష్యంగా, యువత యొక్క భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు దేశ విదేశాలలో చాటిచెప్పి యువతలో ఆత్మ విశ్వాసం, పట్టుదల, దృఢ సంకల్పంపై రచనలు ప్రసంగాలతో యువతలో చైతన్యం నింపిన మహోన్నత వ్యక్తి వివేకానందుడు అని కొనియాడారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం వివేకానందుని ఆశ యాలను అనుగుణంగా పని చేస్తుందని అన్నారు. యువత స్వామి వివేకా నందుడు చూపిన దారిలో ప్రయాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, ఇటుకాల స్వరూప, మోడెం రాజు, జిల్లెల శ్రీపాల్ రెడ్డి, వేముల జగన్, తూడి రవిచందర్ రెడ్డి, సతీష్, కాశీనాథం, బాషబోయిన కొంరయ్య, మసాడి లింగారావు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల మండలంలో 2 కంటి వెలుగు కేంద్రాల ఏర్పాటు

మల్యాల, ప్రభాత వార్త:

ఈనెల 18న ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మల్యాల మండలంలో రెండు గ్రామాలలో కంటి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిరికొండ రవిశంకర్ తెలిపారు. రెండు కంటి వెలుగు బృందాలతో మండలంలోని మేడంపల్లి, గొర్రెగుండంలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 100 రోజుల పాటు కొనసాగే కంటి వెలుగు కార్యక్రమం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామలలో పూర్తి స్థాయిలో కంటి పరీక్షలను జరిపి అద్దాలను అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మొదటి రోజు ఏర్పాటు చేస్తున్న రెండు కేంద్రాల ద్వారా సమీప గ్రామాలలో 18 ఏళ్ళు నిండిన వారందరికి కంటి చూపు మందగించిన వారు ఈ కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా రెండు బృందాలతో అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో కేంద్రాలను నెలకొల్పుతామని ఆయన వివరించారు.

## రోడ్లను పరిశీలించిన అర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్

**-- వినతి పత్రం అందజేసిన మున్సిపల్ చైర్మన్**

జమ్మికుంట, ప్రభాత వార్త:



మానేరు వాగు నుండి అధిక లోడుతో ఇసుక రవాణా చేస్తున్న భారీ వాహనాల రాకపోకల వల్ల రోడ్డు ధ్వంసం కావడంతో అర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రవీందర్ రావు ధ్వంసం అయిన రోడ్లను పరిశీలించారు. జమ్మికుంటకు విచ్చేసిన ఇంజనీర్ ఇన్ చీఫ్ అర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ రవీందర్ రావుకి జమ్మికుంట మున్సిపల్ పరిధిలో భారీ ఇసుక వాహనాలు వెళ్లడం ద్వారా రోడ్డు గుంతలు పడడం ద్వారా ప్రజలకు ఇబ్బంది కరంగా మారిందని మున్సిపల్ పరిధిలోని రోడ్లకు రోడ్డు లేయర్ వేయాలని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేశిని కోటి, ఎంపిపి దొడ్డె మమత, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద జయంతి వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలంలో గురువారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పలువురు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, దళిత మోర్చా ఉపాధ్యక్షులు ఉప్పులేటి బాబు, బోళ్ళ శంకర్, సిద్ధ శ్రీనివాస్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## యువత వివేకానందుని ఆశయాలను కొనసాగించాలి

**-- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



యువత వివేకానందుని ఆశయాలను కొనసాగించాలని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. స్వామి వివేకానందుని జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జమ్మికుంట అంబేద్కర్ చౌరస్తా నుండి 5కె రన్ ను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించి 5కె రన్‌లో పాల్గొన్నారు. కమీషనర్ సమ్మయ్య స్వామి వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి వివేకానందుని సేవలు, యూత్ కు వివేకానందుని ఆశయాలు ప్రజా సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు మద్ది లావణ్య, సంపత్, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీవిఆర్ ఫోటో ఆర్ట్ పెయింటింగ్ బహుకరించిన జాతీయ కళారత్న అవార్డు గ్రహీత ప్రభు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన జాతీయ కళారత్న అవార్డు గ్రహీత బిఆర్ఎస్ నాయకులు అంబాల ప్రభాకర్ (ప్రభు) మానకొండూరు లోని జీవిఆర్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి తను గీసిన ఆర్ట్ పెయింటింగ్‌ను బహు కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తన ఆర్ట్ పెయింటింగ్‌ను చూసి జీవిఆర్ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తన సతీమణి అంబాల లతకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమం ఊపిరి పోసిన్పటికి నుండి స్వరాష్ట్రం సాధించే వరకు ఒక జర్నలిస్ట్‌గా తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం అహర్నిశలు పనిచేసి, నేటి వరకు పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ క్రమశిక్షణతో పనిచేశామని మొదటి నుండి చేసిన తన ప్రొఫైల్‌ని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గుజ్జుల రామకృష్ణ రావు అందజేయడంతో తప్పకుండా తనకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దృష్టిలో పెట్టి వచ్చేలా కృషి చేస్తానని చెప్పిన్నట్లు తెలిపారు.

## వాగ్దేవి పాఠశాలలో అలరించిన విద్యార్థుల సంక్రాంతి సంబరాలు

మల్యాల, ప్రభాత వార్త:



సంక్రాంతి పండుగ పురస్కరించుకుని మల్యాల మండల కేంద్రంలోని శ్రీ వాగ్దేవి పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ పల్లెలలో సాంప్రదాయ రీతిలో జరిగే సంక్రాంతి పండుగ విశిష్టతపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. అంతేకాకుండా విద్యార్థులచే తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా గంగిరెద్దులతో హరిదాసుల వేషాధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల పరిసరాల్లో విద్యార్థులు గాలిపటాలు ఎగరవేసి భోగి మంటలను ఏర్పాటు చేసి పిండి వంటలు గొబ్బెమ్మలను సంక్రాంతి ముగ్గులను వేసి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాగ్దేవి పాఠశాలల అధినేత పోకల నరేష్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మల్యాలలో స్వామి వివేకానంద జయంతి

మల్యాల, ప్రభాత వార్త:



స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వివిధ పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, తహశీల్దార్ సుజాత, ఎంపిడివో శైలజ, మల్యాల ఎస్ఐ చిరంజీవి, సింగిల్‌విండో చైర్మన్ సాగర్ రావు, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, బిజెపి నాయకులు నేరెళ్ళ శ్రవణ్, కొక్కెర మల్లేష్ యాదవ్, గుండేటి గంగారం, ఎంపిటిసి రాచర్ల రమేష్, యువజన సంఘం నాయకులు గాజుల మల్లేశం పాల్గొన్నారు.

## అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన పూదరి రేణుక శివ కుమార్ గౌడ్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



రోడ్లు ధ్వంసమైన విషయంపై అర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించగా అర్ అండ్ బి అధికారులకు జమ్మికుంట నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయాలని వారు కోరారు.

## పాఠశాల విద్యార్థుల సంక్రాంతి సంబరాలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి పాఠశాలకు సంక్రాంతి సెలవులు ప్రకటించినందున జమ్మికుంట బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల ఆవరణంలో రంగు, రంగుల రంగవల్లులు వేసి పాఠశాల ప్రాంగణనానికి సంక్రాంతి శోభను అలంకరించారు. రంగవల్లులలో గొబ్బెమ్మలు పేర్చి చుట్టూరా తిరుగుతూ గొబ్బమ్మ పాటలు పాడుతూ ఆటాలాడారు. ప్రాంగణంలో భోగిమంటలు వేసి సంతోషాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయలు దామోర ప్రభాకర్ పాల్గొని వచ్చే ఈ సంవత్సరమంతా మీ కుటుంబాలు సుఖసంతోషాలతో గడపాలని మీరంతా మంచి విజ్ఞానాన్ని పొందాలని కోరారు. పాఠశాల ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, సారంగపాణి, అవినాష్, సారయ్య, ఐలయ్య, రమకుమారి, భాగ్యలక్ష్మి, రమాదేవి, వనజ, రేణుక ఇంద్ర పాల్గొనగా మహేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం కన్నులపండువగా సాగింది.

# మాయమైపోతున్న అటవీ సంపద

**-అటవీ శాఖ అధికారి రాజేందర్ హస్తం ఉన్నట్లు ప్రచారం**

**- నిద్రమత్తులో అటవీశాఖ యంత్రాంగం**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకై ప్రతిష్టాత్మకంగా హరితహార కార్యక్రమాన్ని ఘనంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుంటే కలప స్మగ్లర్లు మాత్రం వృక్షాలను తెగ నరికిస్తేన్నారు. చెట్టు అంటే ప్రేమ లేదు.. చట్టమంటే భయం లేదు..స్మగ్లర్ వ్యాపారులు పచ్చదనాన్ని గొడ్డలి పెట్టుగా తయారయ్యారు. సిరిచెల్మ రేంజ్ పరిధిలో ఉన్న ఇంద్రవెల్లి మండలంలోని గోపాల్‌పూర్, హీరాపూర్, వాయిపేట్ అటవీ ప్రాంతంలో గుట్టుచప్పుడున చెట్లను నరికి అటవీశాఖ అధికారుల అండదండలతో జోరుగా అక్రమంగా రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈదందాలో అటవీ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఒక అధికారి



హస్తమున్నట్లు బయట ప్రచారం జరుగుతోంది. పైసలిస్తే చాలు అడవిని ఖాళీ చేసిన డోంట్ కేర్ అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వ యంత్రాంగం మొక్కలు నాటడడంపై చూపుతున్న శ్రద్ధ వాటిని సంరక్షించడంలో నిర్లక్ష్యం వహించడంతో వ్యాపారులు రెచ్చిపోతున్నారు. అక్రమ కలప స్మగ్లర్లను కట్టడి చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని పర్యావరణ ప్రేమికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ప్రతి యేటా హరితహారం పేరుతో కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం యంత్రాంగంలో భాగంగా సామాన్య ప్రజలకు భాగస్వామ్యం చేసేందుకు విస్తృత ప్రచారం నిలుస్తుంటే, మరోపక్క అక్రమ కలప స్మగ్లర్లు తమకు ఏమి పట్టనట్టు తమ పని నిర్వహిస్తుంటే, అటవీ శాఖపై అధికారులు వాటిని సంరక్షణపై శ్రద్ధ చూపడం లేదు. పల్లెల్లో మాత్రం దర్జాగా చెట్లు నరికిస్తున్నారు. అటవీశాఖ అధికారుల అనుమతి లేకుండా నరికితే చెట్టు విలువకు నాలుగెంతల జరిమానా విధించాలి. కానీ చెట్టు నరికివేతను అడ్డుకోవడం లేదు. నరికిన చెట్లు



కంటికి కనిపించిన అధికారులు పట్టించుకోవడం లేదని పర్యావరణ ప్రేమికులు ఆరోపిస్తున్నారు. చట్లను నరికిన చట్టపరమైన చర్యలు తీసుకునే ఆలోచన అధికారులకు రావడం లేదన్నారు. నిత్యం కొన్ని వేల చెట్లు నరుకుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదని పర్యావరణ ప్రేమికులు మండిపడుతున్నారు. కలప దందా వెనుక అసలు దొంగలు అధికారులేనని తేలినపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పర్యావరణ ప్రేమికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి మరీ.

# పాదయాత్రగా వచ్చిన మెస్రం వంశీయులు

ఉట్నూర్, ప్రభాతవార్త:

రాష్ట్ర పండుగగా పేరుగాంచిన ఆదివాసుల ఆరాధ్య దైవం కేస్లాపూర్ నాగోబా జాతర పుష్యమాసం పురస్కరించుకొని మెస్రం వంశీయులు గంగా జలం సేకరణ అనంతరం గురువారం పాదయాత్ర చేసుకంటూ వచ్చిన మెస్రం వంశీయులకు ఉట్నూర్ మండలంలోని ఎత్మసూర్‌నగర్‌లో భోజన కార్యక్రమ ఏర్పాట్లు, బస చేయడం జరిగింది. ఈసందర్భంగా జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డి, ఐటీడీఏ చైర్మన్ కనక లక్కేరావు గంగ జలానికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పంద్రజైవంత్‌రావు, మెస్రం శేఖర్, నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారం, డాక్టర్ మెస్రం మనోహర్, కటోడా మెస్రం కోసు, మెస్రం తిరుపతి పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నేరడిగొండ,ప్రభాతవార్త:



నిర్మల్ జిల్ల సారంగాపూర్ మండలంలోని డ్యాంగాపూర్ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలానికి చెందిన తక్కలపల్లి విక్రమ్ నర్సాపూర్ మండలానికి చెందిన యువతీతో పెళ్లి కుదరడంతో త్వరలోనే పెళ్లి ఉండడంతో ఫోటోషూట్ కోసమని తన స్నేహితుడు తిరుమలలో సురేస్ తీసుకొని వాడుకు చెందిన తన కారును తీసుకొని ఫోటో షూట్ వెళ్లి తిరిగి వస్తున్నారు.ఈ క్రమంలో డ్యాంగాపూర్ వద్ద కారు అదుపు తప్పి బోల్తా పడి పెరుమాండ్ల అనిల్ (28)అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గాయపడ్డ విక్రమ్‌ను, సురేష్‌ను నిర్మల్‌లో ఆస్పత్రికి తరలించారు. అనిల్ మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.అనంతరం నేరడిగొండలో అంత్యక్రియలు నిర్వహించారు.

## యువకులు స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

యువకులు స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని తలమడుగు మండల యువజన సంఘాల నేత మేకల రవికాంత్ యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని కజ్జర్ల ఉన్నత పాఠశాలలో శివశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ఉపాధ్యాయులు రమాకాంత్, మహేశ్, గోవర్ధన్, శివశక్తి యువజన సంఘం అధ్యక్షులు అలుగొంటి సంతోష్, సభ్యులు , జక్కుల రవీందర్, గుమ్ముల అభినవ్, రమాకాంత్, హైమద్, సాయినాథ్, అశోక్ పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన ఓయూ జేపీసీ అధ్యక్షుడు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జూనియర్ కాలేజ్ లెక్చరర్ జేఎల్‌లో పేపర్-2, తెలుగు, ఇంగ్లీష్‌భాషలలో ఇవ్వాలని మంత్రి కేటీఆర్‌ను గురువారం ఓయూ జేపీసీ అధ్యక్షుడు డాక్టరన ఎల్చల దత్తాత్రేయ కలిసి విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు విడుదల అవుతున్న ప్రభుత్వ ఉద్యోగ ప్రకటనలపై హర్షం వ్యక్తం చేశారు. మిగితా ఉద్యోగాలన్నింటిని త్వరగా విడుదల చేయాలని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి తక్షణం టీఎస్పీఎస్సీ చైర్మన్‌తో మాట్లాడుతారని రెండు మాధ్య మాలలో ఇచ్చేలా కృషి చేస్తానని తెలిపినట్లు దత్తాత్రేయ తెలిపారు.

## పాఠశాలలో మాక్ పోలింగ్

తాంసి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మాక్ (నమూనా ఎలక్షన్) పోలింగ్‌ను హెచ్‌ఎం రాజేశ్వర్‌రెడ్డితో కలిసి రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులను నాయకులుగా ఎన్నుకు న్నారు. అనంతరం రాష్ట్రస్థాయి వైజ్ఞానిక మేళాలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో పాటు ఉపా ధ్యాయుడు ఉమా మహే శ్వర్‌ను శాలువాతో సన్మానించారు ప్రధానో పాధ్యాయురాలు పద్మజ, ఉపాధ్యాయులు రమాకాంత్, మహే శ్, గోవర్ధన్, శివశక్తి యువజన సం ఘం అధ్యక్షులు అలుగొంటి సంతోష్, సభ్యులు , జక్కుల రవీందర్, గుమ్ముల అభినవ్, రమాకాంత్, పీడీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

## యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

**- జడ్పీటీసీ అర్క పుష్పలత**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



నేటి యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని జడ్పీటీసీ అర్క పుష్పలత అన్నారు. మండల కేంద్రంలో వివేకానంద 160వ జయంతిని న్విహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు, బీజేవైఎం మండల అధ్యక్షుడు లాహానే గిరిధర్, జిల్లా నాయకులు జైస్వాల్, శివకుమార్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మోరే దిలీప్, మాజీ ఉప సర్పంచ్ మస్కే రాజవర్ధన్,ముండే రాజేశ్వర్ పాల్గొన్నారు.

## విద్యార్థినికి సన్మానం

ఉట్నూర్, ప్రభాతవార్త:




మండలంలోని కన్నాపూర్ గ్రామ పంచాయతీలో సిడాం మౌనిక డిగ్రీ చదువుతూ అరకులో నిర్వహించిన జాతీయ పురస్కారాలు భాగంగా ఫొటోగ్రాఫీ ల్యాండ్ స్కేప్‌లో తన ప్రతిభను ఉత్తమంగా నిరూపించి జాతీయ గోల్డ్ మెడల్ అవార్డును అందుకన్నటువంటి ఆదివాసీ బిడ్డకు గ్రామ పంచాయతీ తరపున ప్రత్యేక సన్మానం చేశారు.ఈకార్యక్రమంలో కన్నాపూర్ సర్పంచ్ పెందూర్ జగదీష్, ఉప సర్పంచ్ నైతం దార్యవంతి, నైతం చిత్రు పటేల్, కార్యదర్శి పండిత్ పాల్గొన్నారు.

## వాగ్ధారిదారిలో కలకలం రేపుతున్న కొండముచ్చులు

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండలంలోని బోథ్ ఎక్స్‌రోడ్డు నుంచి వాగ్ధారి గ్రామానికి వెళ్లే రహదారికి అటవీ ప్రాంతంలో కొండముచ్చు కలకలం రేపుతోంది. అటువైపు వెళ్లాలంటేనే జనం భయాందోళనకు గురవుతున్నారు. గత నెల రోజుల నుంచి బైక్‌పై వెళ్తున్న బైక్ వాహనదారుల పైదూకి దాడి చేసి గాయపర్చారు. దీంతో వాగ్ధారి వెంకటాపూర్, మాదాపూర్‌తో పాటు పలు గ్రామస్తులు అటువైపు రాకపోకలు జరుపాలంటేనే జంకుతున్నారు. స్థానికులు తెలిపిన ప్రకారం గురువారం కూడా రోడ్డుకు అడ్డంగా దొరికిన బైక్ వాహనదారులపై దాడికి మాటు వేసుకొని ఉన్న కొండముచ్చు ప్రభాతవార్త దృష్టిలో చిక్కింది. స్థానికులు అటవీశాఖ అధికారులతో ఈ విషయంపై మొర పెట్టుకున్నా స్పందిచక పోవడం శోచనీయమని అంటున్నారు. ఇప్పటికైనా కొండముచ్చు సమస్యను తొలగించి రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# కంటి వెలుగు కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి చర్యలు

## - జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

ఈనెల 18వ తేదీన ప్రారంభం కానున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. గురువారం కాగజ్‌నగర్ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రిలిమినరీ బడ్జెట్ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటి అభివృద్ధి కోసం అధికారులు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు సమిష్టిగా కృషిచేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో చేపట్టవల్సిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ కొరకు కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. చేపట్టవల్సిన పనులు, సంబంధిత ఖర్చుల వివరాలతో పూర్తిస్థాయి నివేదిక అందించాలని తెలిపారు. ఈనెల 18న ప్రారంభం కానున్న కంటి వెలుగు 2వ విడత కార్యక్రమం కొరకు జిల్లాలో పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, కంటి వెలుగు మొదటి విడత కార్యక్రమం విజయవంతం చేసిన స్ఫూర్తితో 2వ విడత కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా అధికారులు కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్, మున్సిపల్ కమీషనర్ అంజయ్య, కౌన్సిల్ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ వార్త

## సోలాల్ సిస్టం లైట్, రెడిమేడ్ ఇండ్ల పరిశీలన

కెరమెరి,ప్రభాతవార్త :



మండలంలోని పట్నాపూర్‌లో కోలాం గిరిజనులకు ఐటీడీఏ ద్వారా అందించిన సోలార్ సిస్టం లైట్లు వారి ఇండ్లలో పనిచేస్తున్న తీరును ఎంపీడీఓ పెందోర్ మోతిరాం గురువారం పరిశీలించారు. అనంతరం శివా గూడ గ్రామంలో ఐటీడీఏ ద్వారా నిర్మిస్తున్న రెడిమేడ్ ఇంటిని పరిశీలించారు. లబ్దిదారులకు మంజూరైన ఇండ్లను త్వరితగతిన నిర్మించి పూర్తి చేయాలని ఐటీడీఏ అధికారులను కోరారు. ఆయన వెంట ఐటీడీఏ ఎండి మేనేజర్ సాగర్, పివిటిజి మండల సూపర్‌వైజర్ సిడాం ధర్మ, తదితరులు ఉన్నారు.

## ఆదివాసి సంస్కృతి ఎంతో గొప్పది

### జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి

జైనూర్,ప్రభాతవార్త :

ఆదివాసి సంస్కృతి ఎంతో గొప్పదని జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని జంగా గ్రామంలో గల జంగులింగు ఆలయంలో



జంగులింగు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి అధ్యాత్మీకం వైపు వారి జీవితాలను మళ్లించాలన్నారు. అధ్యాత్మీకతతో మానసికోల్లాం కలుగుతుందన్నారు. పుష్యమాసంలో ఆదివాసులు నెల రోజుల పాటు కఠోర దీక్షలు చేపట్టి అధ్యాత్మీకంలో ఉంటారన్నారు. ఆలయ పీఠాధిపతి కుమ్ర భగవంత్‌రావు చేతుల మీదుగా దీక్ష చేపట్టారు. ఆలయ అభివృద్ధికి తాను కృషి చేస్తానని, గతేదాడి నిధులు వెచ్చించిన పనులు వేగిరంగా పూరి చేయాలన్నారు. ఆలయ ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు, సైడ్ డ్రైన్‌కు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. భక్తుల సౌకర్యార్థం 60 వేల వంట పాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, ఆలయ కమిటి సభ్యులు ఆత్రం రాము, సర్పంచ్ కుంర శ్యామ్‌రావు, రమాకాంత్, మడావి భీంరావు, ఎంపిటిసి భగవంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే అందుబాటులో విద్య,వైద్యం

### -బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండల కేంద్రంలో గురువారం బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఏరియాలో ఆయన ప్రసంగించారు. మండలంలోని ప్రజలకు విద్య, వైద్య అందని ద్రాక్షగా మారాయని అన్నారు. మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప భూమిపూజ చేసి సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికి నెరవేరలేదని అన్నారు. వైద్యం కోసం అత్యవసర పరిస్థితులు ఎదురైతే కాగజ్‌నగర్‌కు వెళ్లేలోపు ప్రజల ప్రాణాలు పోవాల్సిందేనని అంతేకాకుండా విద్యార్థులకు డిగ్రీ కళాశాల లేకపోవడంతో ఉన్నత చదువులు చదవడానకిఇ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అంతేకాకుండా పోడు భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి ప్రజలను మభ్యపెట్టి ఇప్పటి వరకు కూడా ఎవరికి పట్టారు ఇవ్వలేదని అన్నారు. ఎమ్మెల్యే ఆంధ్ర వ్యక్తి అయినందున ఇక్కడి స్థానిక ప్రజలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఎక్కడి సమస్యలు అక్కడే ఉంచి ప్రజలను మభ్య పెట్టడానికి చూస్తున్నారని ఎద్దేవ చేశారు. తాము అధికారంలోకి రాగానే విద్య వైద్యం పూర్తిస్థాయిలో ప్రజలకు అందేలా చూస్తామని అన్నారు. ఓట్లు రాగానే బీఆర్ఎస్ పార్టీ నాయకులు మందు విందుల కార్యక్రమం మొదలు పెడతారని కావున ప్రజలు ఇది గమనించి ఎన్ని డబ్బులు ఇచ్చినా బీరు బిర్యానిలు పంచిన అవన్నీ తీసుకొని ప్రజా సమస్యల కోసం పాటుపడే బీఎస్పి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పి రాష్ట్ర కార్యదర్శి సిడాం గణపతి, నియోజకవర్గ ఇంచార్జి అర్షద్ హుస్సేన్, రాం ప్రసాద్, జ్యోతి,బీఎస్పి నాయకులు పాల్గొన్నారు.

## యువజనోత్సవంలో కనక రాజు జూనియర్ బృందం ప్రతిభ

జైనూర్,ప్రభాతవార్త :



హైదరాబాద్‌లో బుధవారం నిర్వహించిన యువజన కళోత్సవంలో మార్లవాయికి చెందిన పద్మశ్రీ కనక రాజు జూనియర్ బృందం మంచి ప్రతిభ కనబర్చింది. ఈ పోటీల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి యువకులు హాజరు అయి వారి ప్రతిభ కనబర్చారు. కనక రాజు జూనియర్ బృందం మంచి ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచింది. దీంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. జాతీయ స్థాయి పోటీలు కర్ణాటకలో నిర్వహించనుండగా ఆ పోటీల్లో పాల్గొనేందుకు బయల్దేరారు. రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి పొందడంతో మార్లవాయి వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## కంటి వెలుగును విజయవంతం చేయాలి

కెరమెరి,ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18 నుండి నిర్వహించే రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవాలని ఎంపీపీ పెందోర్ మోతిరాం అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంటి చూపుతో బాధపడుతున్న వారిందరికి పరీక్ష కేంద్రాలకు వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. యువకులు, వృద్ధులకు పరీక్షలు నిర్వహించి మందులు, కంటి అద్దాలు ఇస్తారని, అవసరమైన వారికి ఉచిత ఆపరేషన్‌లకు తరలిస్తారన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు సమాచారం అందించి తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించేలా సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణగౌడ్, వైస్ ఎంపిపి అబుల్ కలాం, వైద్యాధికారి వెంకటేష్, ఎంపీవో సుదర్శన్‌తో పాటు ప్రజా ప్రతినిధులు, కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నిర్మల్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలంలోని గొల్లమాడ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామ సర్పంచ్ మహేష్ తన సొంత ఖర్చులతో స్టడీ మెటీరియల్ అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లితండ్రులకు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, పాఠశాల చైర్మెన్ పోశెట్టి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవ వేడుకలు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వారి ఆయన సేవలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జి తిరుపతి మాట్లాడుతూ స్వామి వివేకానంద నడవడిక, వ్యక్తిత్వం దేశ యువతకు ఆదర్శ ప్రాయమని పేఒర్కన్నారు. విదేశి సంస్కృతిపై మోజు పెంచుకుంటున్న ఆధునిక భారతీయ యువత వివేకానంద అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసీఫ్, అమిరున్నిసా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రవి, జయంతి, అశోక్, మునావర్, రాజ్యలక్ష్మి, ఆనందం, నర్సయ్య, రజాక్, భిక్షపతిన, ముదబీర్, రహీం, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

తిర్యాని,ప్రభాతవార్త:



తిర్యాని మండలంలోని స్థానిక జెడ్పి పాఠశాలలో సంక్రాంతి పండగను పురస్కరించుకుని గురువారం విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఎం వెంకటేశ్వర స్వామి ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్బంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చదువుతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అందమైన రంగవళ్ళులు వేసిన విద్యార్థులను ఆయన అభినందించారు. అలాగే పండగల విశిష్టత, సాంప్రదాయాలు, సంస్కృతి తదితర విషయాలపై విద్యార్థులకు వివరించారు. ఈ ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వితియ, తృతియ స్థానాల్లో అశ్విత, సౌమ్య, దీక్షిత బృందాలు విజేతలుగా నిలిచారు. కాగా విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గోనడంతో పాఠశాలలో పండగ వాతవరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రాము, ఉపాధ్యాయులు అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్ , శ్రీధర్, నరేందర్, బేబిరాణి, మంజూల, విద్యార్థులు, తదితరులు పాల్గోన్నారు.

## గిరిజన మత్స్యశాఖ సంఘాల ఏర్పాటు

తిర్యాని,ప్రభాతవార్త:



తిర్యాని మండలంలోని డోల్పులవాగు ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల గిరిజనులతో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాలమేరకు గిరిజన మత్స్యశాఖ సహకార సంఘాలను గురువారం ఏర్పాటు చేసినట్లు కుమ్రంభీం జిల్లా పీసా కోఆర్డినేటర్ అర్క వసంత్ రావు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ డోల్పులవాగు ప్రాజెక్టు పరిధిలోని మోహందా, గుడిపేట్, పాటర్‌గూడ, కొర్లోంక తదితర గ్రామాల గిరిజనులతో మత్స్య సహకార సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సంఘాలకు ఐటిడిఏ ఆధ్వర్యంలో చేపల పెంపకంపై పూర్తి నైపుణ్య శిక్షణను ఇవ్వడం జరుగుతుందని ఈ శిక్షణ కాలం మూడు నెలల పాటు ఉంటుందన్నారు. సంఘాలుగా ఏర్పడ్డ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ శిక్షకులు డి రమేష్, మొబలైజర్స్ కినక మల్కు, బొజ్జిరావు, అడ శ్రీనివాస్, ఎం శ్రీనివాస్, గుండం వెంకటేశ్వర్లు, రైతులు పాల్గోన్నారు.

## తిర్యాని కళాశాలలో ఘనంగా వివేకనంద జయంతి

తిర్యాని,ప్రభాతవార్త:



తిర్యాని మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం స్వామి వివేకనంద జయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ రావు, అధ్యాపకులు స్వామి వివేకనంద చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన మహనీయుడు వివేకనంద అన్నారు. నిస్వార్థం లేని ప్రేమ, దేశం పట్ల అంకితభావం కలిగిన వివేకనందుడిని ఆధర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారినవీన్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు మంజి, అనీల్, శంకర్, గణపతి, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలో స్వామి వివేకానంద 136వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని స్థానిక వివేకానంద చౌక్ ,జనకాపూర్ పార్టీ కార్యాలయంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చర్ల మురళి మాట్లాడుతూ వివేకానంద ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని అన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి తెలిపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అనంతరం వివేకానంద చౌక్‌లో బీజేపి, ఆర్‌ఎస్‌ఎస్, హిందూవాహిని ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర వస్తువులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్నాక విజయ్‌కుమార్‌తో పాటు జిల్లా నాయకులు, విశ్వ హిందు పరిషత్ నాయకులు హిందూ వాహిని నాయకులు, బీజేపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కృష్ణ కుమారి, బీజేపి జిల్లా ఉపాధ్యాక్షులు ఖాండ్రె విశాల్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆత్మారాం నాయక్, బీజేపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్, అసెంబ్లీ ఇంచార్జి సొల్లు లక్ష్మి, బీజేపి మండల అధ్యక్షుడు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీఎస్ఎస్ చింతగూడ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని జడ్పిఎస్ఎస్ చింతగూడ పాఠశాలలో గురువారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఉపాధ్యాయులు, విద్యార్థులు ముందస్తుగా సంబరాలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థులకు ముగ్గుల పోటీలు, గాలి పాటాల పోటీలు నిర్వహించారు. ఆయా పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అదే విధంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పిండి వంటలు తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సుధాకర్ విద్యార్థిని విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను, ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతో పాటు మన వారసత్వ పండుగలపై కూడా అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బడుగు శ్రీనివాస్, గులాబ్‌రావు, మోహన్ దుర్గం, ప్రదీప్, కె. శ్రీను, శైలజ పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :



పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తా నుండి సంజీవయ్య కాలనీ వరకు కోటి రూపాయల వ్యయంతో చేవడుతున్న రోడ్డు పనులను గురువారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, వైస్ చైర్మన్ గిరీష్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ అంజయ్య, డీఈ రమాదేవి, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్
వార్త

## ఐటీ టవర్ వద్ద మౌలిక వసతులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ఐటీ టవర్ కల్పవృక్షం ఉద్యోగాలు కల్పించనుందని చైర్మన్ జోగు ప్రేమేందర్ పేర్కొన్నారు. పట్టణంలోని తాత్కాలిక ఐటీ టవర్‌ను రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఇటీవల సందర్శించిన సమయంలో తగు మౌలిక వసతుల కల్పన కోసం కోటిన్నర రూపాయల నిధులను మంజూరు చేశారు. ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

## కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానుంది. కనుక మండల



కేంద్రంలోని రైతు వేదికలో డాక్టర్ హరీశ్ ఆధ్వర్యంలో మండల పంచాయతీ కార్యదర్శులకు ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో మండల అధికారులు, స్థానిక సర్పంచ్ మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కరుణాకరెడ్డి, డాక్టర్ హరీశ్, ఎంపీడీఓ రమాకాంత్, ఎంపీఓ దిలీప్‌కుమార్, పంచాయతీ సెక్రటరీలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జంగుబాయికి పూజలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఆదివాసులు తమ ఆరాధ్యదైవం జంగుబాయి దేవతకు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం రాత్రి నుంచి గ్రామ పొలిమేర గల పంట చేనులో జాగారం చేసి నైవేద్యంతో మొక్కులు చెల్లించుకున్నారు. పుష్యమాసం ఆరంభంలో దీక్షలు చేపట్టి, కులదేవతలకు



పూజలు చేయడం ఆచారంగా వస్తోందని కులపెద్ద వెట్టి దౌలత్ తెలిపారు. ఈకార్యక్రమంలో పురుషోత్తం, జి. మోహన్, దయానంద్, విఠల్, గంగాధర్, గోవింద్‌రావు, దేవిదాస్, పాండురంగ్, రాందాస్ పాల్గొన్నారు.

## 18లోగా పరీక్ష ఫీజు చెల్లించాలి

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటిలో అడ్మీషన్లు తీసుకున్న డిగ్రీ విద్యార్థులు ఈనెల 18లోగా పరీక్ష ఫీజు చెల్లించాలని ఎస్‌కెఈ డిగ్రీ కళాశాల స్టడి సెంటర్ కోఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెమిస్టర్ -1, సెమిస్టర్-3, సెమిస్టర్-5 విద్యార్థులతో పాటు సైన్స్ విద్యార్థులు అదనంగా ప్రాజెక్టికల్ ఫీజు ఆన్‌లైన్ ద్వారా ఈనెల 18లోగా చెల్లించాలని పేర్కొన్నారు. వీటికి సంబంధించిన పరీక్షలు ఫిబ్రవరి నెలలో ఉంటాయని ఇతర వివరాల కోసం సెల్ నెం. 9866398678ను సంప్రదించాలన్నారు.

# లయన్ క్లబ్‌లో ఆధ్వర్యంలో వివేకనందుని జయంతి వేడుకలు

రామకృష్ణాపూర్, (ప్రభాతవార్త):
మంచిర్యాల లయన్స్‌క్లబ్ సఖీ ఆధ్వర్యంలో గురువారం యువతకు ఆదర్శమైన వివేకనందుని జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్యను శాలువాతో సన్మానించారు. అదేవిధంగా యువతకు ఆదర్శంగా నిలుస్తూ, ఎంతో మంది విద్యార్థులకు, యువతకు, నిస్సహాయ స్థితిలో ఉన్న వారికి జివిఆర్ ఫౌండేషన్ ద్వారా సాయం చేస్తున్నందుకు డాక్టర్ రాజా రమేష్ బాబుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా రమేష్ బాబు మాట్లాడుతూ ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా నిలుస్తూ వారికి ధైర్యాన్ని ఇస్తూ ఎన్నో సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ సఖీ వారికి



హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ముఖ్యంగా యువత పొగాకు, గుట్కా, మద్యం సేవించకుండా వారి జీవితాలో ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని కోరారు. జివిఆర్ ఫౌండేషన్ సేవ కార్యక్రమంలో పాలుపంచుకున్న సభ్యులందరికి పేరేపేరున ధన్యవాదాలు తెలిపారు. ముమ్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని జివిఆర్ ఫౌండేషన్‌తో సాధ్యమైనంత వరకు నిస్సహయ స్థితిలో ఉన్నవారికి తోడు ఉంటానని, చదువుకునే పిల్లలకు అండగా నిలుస్తామని లయన్స్ క్లబ్ ఆఫ్ సఖీ వారి సేవా కార్యక్రమాలకు తోడుగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సఖీ సభ్యులు మంగ, సుమ వారి బృందం పొన్నాల సాగర్, సురేందర్, రవీందర్, ఆకనపల్లి సురేష్, బద్రి సతీష్, కిరణ్ కుమార్, ఊపలపు సురేష్, మూర్తి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## కార్మికులపై పని భారం తగ్గించాలి

### -ఏఐటీయుసి నాయకులు

నస్పూర్, (ప్రభాతవార్త):



సింగరేణి యాజమాన్యం కార్మికుల పై పని భారం తగ్గించాలని ఏఐటియుసి ఉపప్రధాన కార్యదర్శి కె.వీరభద్రయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి మోతుకూరి కొమురయ్య అన్నారు. గురువారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ-1గనిపై జరిగిన గేట్ మీటింగ్‌లో వారు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా పనిచేయాలని ఏదైనా సమస్య వస్తే కార్మికులకు తాము అండగా ఉంటామని అన్నారు. 11వ వేతన ఒప్పందంలో ఒకటవ కేటగిరి కార్మికుల వేతనం సుమారు 1011రూపాయల నుండి 1502 రూపాయల వరకు పెరిగిందన్నారు. ఇతరులను విమర్శించే ముందు సింగరేణిలో ప్రతి నెల 20వ తేదీన వచ్చే ఇన్సెంటివ్ ఎందుకు రావడం లేదో సమాధానం చెప్పాలన్నారు. దీనిపై గుర్తింపు సంఘం నాయకులు యాజమాన్యాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి దాడి రాజయ్య, నాయకులు పరుశురాం, వేణు, శ్రీనివాస్, వంశీ, రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నస్పూర్, (ప్రభాతవార్త):



నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 64 మంది లబ్ధిదారులకు గురువారం సీసీసీలోని సింగరేణి ఆఫీసర్స్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెళ్ళిళ్ళు తల్లిదండ్రులకు భారం కాకూడదని ఉద్దేశ్యంతో కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టి, పేదలకు అండగా నిలిచారని అన్నారు. ఆడపిల్లల తల్లికి నేరుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీలకు కాన్పు సమయంలో అంగన్ వాడిల ద్వారా పాలు, గుడ్లు, భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన గర్భిణీలకు 12 వేల రూపాయాలతో పాటు కేసీఆర్ కిట్ తెలంగాణ ప్రభుత్వం నేరుగా లబ్ధిదారులకు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కౌన్సిలర్లు వంగ తిరుపతి, బేర సత్యనారాయణ, కేడిక ప్రకాష్ రెడ్డి, మర్రి రాజమౌళి, పూదరి కుమార్, గంగా, లక్ష్మి, మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్, టీఆర్ఎస్ నాయకులు అహ్మద్, గరిసె రామస్వామి, చెల్ల విక్రమ్, రఫిక్ ఖాన్, భీమయ్య, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిఖని గనిలో మేనేజ్‌మెంట్ ప్లాన్ పై అవగాహన కార్యక్రమం

బెల్లంపల్లి, (ప్రభాతవార్త):



బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని గనిలో సేఫ్టి మేనేజ్‌మెంట్ ప్లాన్ అమలు పర్యవేక్షణ యొక్క పాత్రను క్షుణ్ణంగా వివరించే ఒదుకు గురువారం రోజున కార్పోరేట్ జీఎం గురువయ్య ఆదేశాల మేరకు గని ఆవరణలో రక్షణ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా విచ్చేసిన బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం జాన్ ఆనంద్, మందమర్రి ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ ఏరియా రక్షణ అధికారి ఓదెలు, ప్రాజెక్టు అధికారి ఆర్.విజయ్ ప్రసాద్, ఎస్ఎంటిసి ఇంచార్జీ విజయ్ కుమార్, గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, రక్షణ అధికారి పి.రాజు, పిట్ ఇంజనీర్ రాంబాబు, పిట్ సెక్రటరీ దాసరి శ్రీనివాస్, దాసరి తిరుపతి గౌడ్, టీబీజీకేఎస్ నాయకులు వెంకటరమణ, రాజనాల రమేష్, పాల్గొని ఈ యొక్క సేఫ్టి మేనేజ్‌మెంట్ ప్లాన్ అమలు పర్యవేక్షణ మీద విలువైన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గని అధికారులు, సూపర్‌వైజర్లు, టెక్నిషియన్లు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి శ్రీరామ హై స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

బెల్లంపల్లి, (ప్రభాతవార్త):



హిందువుల ముఖ్య పండుగల్లో ఒకటైన పండుగ, భోగభాగ్యాలను ప్రసాదించే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక బెల్లంపల్లిలోని శ్రీరామ హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రైమరీ,ప్రీ ప్రైమరీ విద్యార్థులు హరిదాసులు, రైతులు, పల్లెటూరి ఆడపడుచులు మొదలైన చక్కటి సంప్రదాయ వేషధారణతో పాఠశాలకు వచ్చి, గాలిపటాలను ఎగురవేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సంక్రాంతి బొమ్మల కొలువు అందరిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎం.శ్రీధర్, డైరెక్టర్ ఎం.శ్రీవిద్య, డీజీఎం లక్ష్మణరావు, ఆర్ఐ రాజు, జోనల్ కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ్, డీన్ రవికుమార్, ప్రైమరీ ఇంచార్జీ వరలక్ష్మి, ప్రీప్రైమరీ ఇంచార్జ్ పల్లవి, పీఈటి రాంబాబు, ఏఓ వెంకటేష్‌లతో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ముందు వెలిసిన దుకాణాలను తొలగించాలి

బెల్లంపల్లి, (ప్రభాతవార్త):



బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఎస్సీ హాస్టల్ ముందు వెలిసిన దుకాణాలను తొలగించాలని నేషనల్ కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి అసెంబ్లి ఇంచార్జ్ మద్దెల శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపాలిటీ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహము ముందు గల బస్టాండ్‌ను ఆనుకోని కొంతమంది ప్రజాప్రతినిధుల అండదండలతో దుకాణం ఏర్పాటు చేసుకోని సిగరేట్లు, గుట్కాలు, ఇతరత్రా వాటన్నింటిని విక్రయిస్తూ ఇదేకాక ఒక వసతి గృహం ముందు ఇలాంటి షాపును ఏర్పరచుకోని అందులోచదివే విద్యార్థులకు సిగరేట్లు అమ్ముతు వారిని వ్యసనాలకు గురయ్యే విధంగా తయారు చేయడమే కాకుండా ఇతరులు దుకాణల వెనుక వైపు సిగరేటు తాగుతు కాల్చి మిగిలిన సిగరేటు ముక్కలను హాస్టల్లో పడవేస్తున్నారని దీనివల్ల విద్యార్థులకు చాలా ఇబ్బంది కలుగుతుందని అసలే యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతుంటే దేవాలయం లాంటి విద్యాలయం ముందు ఇలాంటి షాపులను ఏర్పాటు చేయడం చాలా శోచనియమని వెంటనే అధికారులు స్పందించి ఈ షాపులను ఇక్కడ నుండి తొలగించి విద్యార్థులను చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చూడాలని ఆ దుకాణంను వెంటనే తొలగించాలని నేషనల్ లిస్టు కాంగ్రెస్ పార్టీ తరుపున కోరుతున్నాము అన్నారు.

## ఎయిమ్స్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

నస్పూర్, (ప్రభాతవార్త):
నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంపూర్ ఎయిమ్స్ పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను పాఠశాల యాజమాన్యం ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మైదం రామకృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశేషాలను, తెలుగు వారి సంస్కృతి, సంప్రదాయాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రమణారెడ్డి, రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అల్పాహారం

రామకృష్ణాపూర్, (ప్రభాతవార్త):
రామకృష్ణాపూర్ విజయ గణపతి దేవాలయం నుండి శబరిమల యాత్రకు వెళుతున్న అయ్యప్ప స్వాములకు గురువారం రోజున జివిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ రాజా రమేష్ మిత్ర బృందం పొద్దున అల్పాహారం ఏర్పాటు చేసి వారికి టీ-షర్ట్స్, వాటర్ బాటిల్స్ అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ అయ్యప్ప స్వాముల కోరిలన్ని నెరవేరాలని ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్షేమంగా వెళ్లి లాభంగా రావాలని అయ్యప్ప స్వామి దర్శనం మంచిగా జరగాలని కుటీరంలో ఉన్న అయ్యప్ప స్వాములు వారి కుటుంబ సభ్యులు అందు సుఖసంతోషాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకున్నారు. అనంతరం గురు స్వాములు కృష్ణమూర్తి గురుస్వామి ,రంగాచారి గురు స్వామి, ఇతర గురు స్వాముల సమక్షంలో రాజరమేష్‌ని సన్మానించి ఆశీర్వదించినందుకు ప్రతి ఒక్క స్వామికి పేరుపేరున పాదాభినందనాలు తెలిపారు. జివిఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు ఆకనపల్లి సురేష్, బద్రి సతీష్, ఊపలపు సురేష్, కిరణ్ కుమార్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# క్రీడల వల్ల స్నేహభావం పెంపొందుతుంది





**- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల**

**ధర్మపురి, ప్రభాతవార్త :** యువకులు క్రీడల్లో రాణించాలని, క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఎంఎల్ కొప్పుల ట్రస్టు సహకారంతో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రోలింగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం ఎంపీ వెంకటేష్ నేతకాని, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై మంత్రి మాట్లాడుతూ ప్రతీ క్రీడాకారుడు ఆటను ఆస్వాదించాలని, గెలుపు ఓటములు సమానంగా భావించి క్రీడాస్ఫూర్తిని చాటాలని పేర్కొన్నారు. యువకులందరూ స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని తన ఆశయాలకు అనుగుణంగా జీవనం సాగించాలని పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో 152 టీంలు పాల్గొనగా, పాల్గొంటున్న క్రీడాకారులందరికీ ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. టోర్నమెంట్‌లో విజయం సాధించిన జట్టుకు 60 వేలు బహుమతి, రన్నర్‌గా నిలిచిన జట్టుకు 30 వేల ప్రైజ్ మనీ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ కౌశిక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్



**వీణవంక, ప్రభాత వార్త:** ఈనెల 18న ఖమ్మంలో సిఎం భారీ బహిరంగ సభ ఉన్నందున గురువారం సభ ఏర్పాట్లను పరిశీలించినందుకు వెళ్ళిన మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిలను ఖమ్మం లో వీణవంక గ్రామ సర్పంచ్ నీలకుమార్ బృందం మర్యాదపూర్వకంగా కలిశారు.

# సీనియర్ సిటిజన్లు సమాజ మార్గదర్శకులు

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సీనియర్ సిటీజన్స్ సమాజ మార్గదర్శకులని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి పేర్కొన్నారు.గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన 2023 క్యాలెండర్లను,సీనియర్ సిటిజన్ చట్టం అవగాహన పుస్తకాలను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయో వృద్ధులను విస్మరించే పిల్లలు శిక్షార్హులేనన్నారు. సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రభుత్వం తరపున వృద్ధాశ్రమ ఏర్పాటుకు చొరవ చూపిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు, కలెక్టర్ రవికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యాక్షుడు పిసి.హన్మంతరెడ్డి, యాకూబ్, విజయ్, కోశాధికారి వి.ప్రకాష్ పాల్గొన్నారు.



## యంత్రాలను పూర్తి స్థాయిలో ఉపయోగించి
# నిర్దేశిత లక్ష్యాలను సాధించాలి



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** యంత్రాలను పూర్తి స్థాయిలో ఉపయోగించి నిర్దేశిత లక్ష్యాలను రక్షణతో సాధించాలని సింగరేణి ఆర్జీ 3 జిఎం టి.వెంకటేశ్వర్ రావు అన్నారు. ఆర్జీ 3 ఏరియా ఓసిపి 1 కోసం నూతనంగా కొనుగోలు చేసిన 75 టన్నుల సామర్థ్యం గల నూతన క్రేన్‌ను గురువారం జిఎం టి.వెంకటేశ్వర్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. రూ.3.6కోట్ల విలువ గల టిఐఎల్ కంపెనీ వారు తయారు చేసిన ఈ క్రేన్ భారీ సామాగ్రిని ఎత్తడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 3 టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, ఓసిపి 1 పివో ఎన్.రాధాక్రిష్ణ, ఎస్ఓటూజిఎం జి.రఘుపతి, ఏరియా రక్షణాధికారి వెంకట రమణ, ఏరియా క్వాలిటీ ఇన్‌ఛార్జి బివి.సత్యనారాయణ, బ్రాంచ్ సెక్రటరీ జక్కుల దామోదర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, ఇన్‌ఛార్జి మేనేజర్ కోటయ్య, ఫిట్ కార్యదర్శులు, ఉద్యోగులున్నారు.

# కాండం తొలిచే పురుగు పట్ల జిల్లా రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో యాసంగి పంటలో కాండం తొలిచే పురుగుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో యాసంగిలో 1,10,000 ఎకరాల్లో వరి నాట్లు వేయడం జరిగిందని, కొన్ని చోట్ల నారుమడి దశలోనూ, మరికొన్ని ప్రాంతాల్లో నాట్లు వేసిన దశలోనూ ఉందని, గత వారం రోజులుగా కాండం తొలిచే పురుగు, రెక్కల పురుగుల గుడ్ల సముదాయాలు గమనించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం పిలక దశలో కాండం తొలిచే పురుగు ఉధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, రైతులందరూ అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని అన్నారు.


## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన
# ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ఆసుపత్రిలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేసి పేషెంట్లకు మంచి చికిత్స అందజేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.డిఎమ్ఈతో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే,ఆసుపత్రి మొత్తం తిరుగుతూ పేషంట్‌లను సమస్యలను తెలుసుకుంటూ భరోసా కల్పిస్తూ,ఆసుపత్రి శానిటేషన్ సరిగా చేయాలని,పేషంట్‌లకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన కల్పించాలని, ముందు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఇన్ఫెక్షన్ సోకకుండా ఉంటుందని, వైద్యులు నిరంతరం రోగుల పట్ల దృష్టి సారించాలని, వృత్తిగా కాకుండా బాధ్యతతో సేవ చేయాలని సూచించారు.ఆర్ఎంవో చంద్రశేఖర్, డా.శశికాంత్ రెడ్డి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మంచి ఆదర్శాలను అలవరుచుకోవాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** యువత జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి మంచి ఆదర్శాలను, అలవాట్లను అలవరుచుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. స్వామి వివేక నంద జయంతిని పురస్కరించుకొని గురువారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన యువజన వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వివేక నందుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి వివేక నందుడు జీవితంలో అనేక కష్టాలు అనుభవించి ఉన్నత స్థాయికి ఎదిగారని, ప్రస్తుతం విద్యార్థులు వివేకనందుడి ఆదర్శాలను తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కుమార్ దీపక్, జిల్లా యువజన క్రీడా శాఖాధికారి తిరుపతి రావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మన ఊరు-మన బడి పనులను పరిశీలించిన డిఈవో జగన్మోహన్ రెడ్డి

**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కొత్తపేట గ్రామ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు-మన బడి పనులను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి డా.బి.జగన్మోహన్‌రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మన బడి పథకం విజయవంతం కావాలంటే కాంట్రాక్టర్లు సహకరించి తొందరగా నాణ్యతతో కూడిన పనులను పూర్తి చేయాలని ఆయన సూచించారు.పాఠశాలకు మంజూరైన వంటగది, టాయిలెట్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణం,మొదలైన కాంపోనెంట్ పనులను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 18,19 తేదిలోగా పనులు పూర్తి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలని ఆయన సూచించారు.డిఈవో వెంట మండల విద్యాధికారి బత్తుల భూమయ్య,గ్రామ సర్పంచ్ కొమ్ము రాంబాబు,ఎఈ రాజ్‌కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.సూర్య కుమారి,తదితరులు ఉన్నారు. అంతకుముందు జిల్లా విద్యాధికారి తొలిమెట్టులో భాగంగా విద్యార్థుల యొక్క పురోగతిని పరిశీలించారు.పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు



ప్రగతికి పాటు పడాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.మన ఊరు మన బడి పథకంలో భాగంగా కొత్తపేటలో చేపడుతున్న పనులను డిఈఓ పూర్తిగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.